


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :46 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ మంగళవారం- 18 - నవంబర్- 2025

## వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 నుంచి ఢిల్లీ-షాంఘై మధ్య నాన్‌స్టాప్ విమానాలు

వారానికి నాలుగు సార్లు బోయింగ్ 787-8 విమానంతో సేవలు

2026లో ముంబై నుంచి కూడా షాంఘైకి సర్వీసులు ప్రారంభించే యోచన

ఇటీవల ఇండిగో కూడా చైనాకు విమానాలు పునఃప్రారంభం



ఢిల్లీ : టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిరిండియా విమానయాన సంస్థ సోమవారం కీలక ప్రకటన చేసింది. మిగతా..2లో

## సౌదీ బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం...

మక్కా నుంచి మదీనాకు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదంలో 45 మంది మృతి

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రివర్గం

అంత్యక్రియల కోసం ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరిని సౌదీకి పంపించాలని నిర్ణయం



ఢిల్లీ : సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం మిగతా..2లో

## పగబట్టిన వాన దేవుడు..



- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సోమవారం, మంగళవారం భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ప్రకటించింది
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచనలు జారీ చేసింది.

అమరావతి, నవంబర్ 17: నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంక సమీపంలో శనివారం ఏర్పడిన అల్పపీడనం మరింత చురుకుగా కదులుతుంది. దీని ప్రభావంతో

# విశాఖ ఉక్కుపై ప్రభుత్వం కీలక ప్రకటన

- విశాఖ ఉక్కు పరిశ్రమపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో ఉక్కు పరిశ్రమకు రూ.15 వేల కోట్ల సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించినట్లు తెలిపింది.
- ఈ సంస్థను ప్రైవేటీకరణ చేయడం లేదని..
- ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తుందని స్పష్టం చేసింది.



మిగతాది 2లో

అమరావతి, నవంబర్ 17: విశాఖ ఉక్కు పరిశ్రమపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ సంస్థను ప్రైవెటైజేషన్ చేయడం లేదని.. ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తుందని స్పష్టం చేసింది. ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో ఉక్కు పరిశ్రమకు రూ.15 వేల కోట్ల సాయం

## ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్... సజ్జనార్ కు పవన్ కల్యాణ్ అభినందనలు



2

- ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడిని అరెస్ట్ చేయడంపై పవన్ కల్యాణ్ స్పందన
- పైరసీ వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోందని ఆందోళన
- బెట్టింగ్, పొంజీ స్కీమ్‌లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ చర్యలనూ కొనియాడిన పవన్
- ఈ చర్యలు భారత సినీ పరిశ్రమకు మేలు చేస్తాయని వ్యాఖ్య

## స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దు



2

- రిజర్వేషన్ పరిమితులను ఉల్లంఘిస్తే స్థానిక సంస్థల ఎన్నికలు నిలిపివేయాల్సి ఉంటుంది
- స్పష్టం చేసిన సర్వోన్నత న్యాయస్థానం

## మరణశిక్షపై తొలిసారిగా స్పందించిన షేక్ హసీనా

- బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణశిక్ష
- ఇది పక్షపాతంతో కూడిన రాజకీయ కుట్ర అని విమర్శించిన హసీనా
- అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో విచారణకు సిద్ధమంటూ సవాల్



ఢిల్లీ : బంగ్లాదేశ్ రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. ఆ దేశ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనాకు మరణశిక్ష విధిస్తూ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసీటీ) కాసేపటి క్రితం సంచలన తీర్పు వెలువరించింది. గతేడాది జులైలో జరిగిన ప్రదర్శనల సందర్భంగా మానవతా వ్యతిరేక నేరాలకు పాల్పడ్డారని నిర్ధారిస్తూ ఈ శిక్ష ఖరారు చేసింది. అయితే, ఈ తీర్పును షేక్ హసీనా తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా పక్షపాతంతో కూడిన, రాజకీయ ప్రేరేపిత తీర్పు అని ఆమె అభివర్ణించారు. మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'రిగ్గ్ ట్రిబ్యునల్' ఈ తీర్పు ఇచ్చిందని హసీనా ఆరోపించారు. ఈ మేరకు ఐఏఎన్ఎస్ తన కథనంలో వెల్లడించింది. "ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాని ఈ ప్రభుత్వంలోని కొందరు తీవ్రవాదులు, నన్ను, నా పార్టీ అవామీ లీగ్‌ను మిగతా..2లో

## సౌదీ అరేబియా ప్రమాదం... ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేసిన ప్రధాని
- గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష
- సౌదీ ప్రభుత్వంతో మన అధికారులు సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడి



ఢిల్లీ : సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారత యాత్రికులతో వెళుతున్న బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో అందరూ నిద్రలో ఉండటంతో 45 మంది సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రియాద్‌లోని భారత ఎంబసీ, జెద్దాలోని కాన్సులేట్ అవసరమైన సహాయం అందిస్తాయని వెల్లడించారు. మిగతా..2లో

## సౌదీలో బస్సు ప్రమాదం.. రంగంలోకి కేటీఆర్.. మైనార్టీ నేతలకు కీలక ఆదేశాలు



2

- ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు,
- కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మైనార్టీ నాయకుల ప్రత్యేక బృందం సౌదీకి బయలుదేరేందుకు ఏర్పాట్లు ప్రారంభించింది.

హైదరాబాద్: : సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన మైనార్టీ సోదరుల

# విద్యతో పాటు విలువలు, విశ్వాసం అదే 'పెహచాన్'

- 'పెహచాన్ ద స్ట్రీట్ స్కూల్' పేరుతో మురికివాడల్లోని పిల్లలకు ఉచితంగా విద్య
- 10 కేంద్రాల్లో 1,200 మంది వాలంటీర్లతో 1700 మంది విద్యార్థులకు బోధన
- సామాజిక సేవలో రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డ్




వివరాలు 2లో..

హైదరాబాద్: : ఢిల్లీలోని నోయిడా ప్రాంతానికి చెందిన ఆకాశ్? టాండన్? మార్కెటింగ్? ప్రొఫెషనల్?, సోషల్? యాక్టివిస్ట్?. 'పెహచాన్? ద స్ట్రీట్? స్కూల్'? పేరుతో మురికివాడల్లోని పిల్లలకు చదవు చెబుతారు. ప్రస్తుతం 10 కేంద్రాల్లో 1,200 మంది వాలంటీర్లు, 1700 మంది విద్యార్థులున్నారు. పదేళ్లుగా క్రౌడ్? ఫండింగ్?తో ఉచితంగా విద్యను అందిస్తున్నారు. కార్పొరేట్? పాఠశాలల స్థాయిలో పేద విద్యార్థులకు జీవన నైపుణ్యాల్లోనూ శిక్షణ ఇస్తున్నారు. ఈయన చేసిన సేవలకుగానూ కస్టోడియన్? ఆఫ్? హ్యూమానిటీ అవార్డు, మోస్ట్? ప్రామిసింగ్ ఎన్జీవో ఇన్ ట్రాన్స్‌ఫార్మింగ్ లైవ్స్ త్రూ స్ట్రీట్, టీచర్ వారియర్స్ అవార్డులు

## అంగన్వాడీ చిన్నారుల కోసం ప్రభుత్వం సరికొత్త స్కీమ్.. దేశంలోనే తొలిసారిగా..

- రాష్ట్రంలోని పోషకాహార లోపాన్ని అధిగమించి, తెలంగాణ రాష్ట్రాన్ని పోషకాహార లోప రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని
- "అభివృద్ధిలో వెనుకున్న ములుగు జిల్లాను ఈ కార్యక్రమానికి పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకోవడం జరిగిందని సీతక్క తెలిపారు.
- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలు పనిచేసేలా అంగన్వాడీ టీచర్లు అంకితభావంతో కృషి చేయాలన్నారు.



2

అంగన్వాడీ చిన్నారుల కోసం తెలంగాణ ప్రభుత్వం సరికొత్త స్కీమ్ అమలుకు శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలిసారిగా అంగన్వాడీ ప్రీస్కూల్ చిన్నారులకు రోజూ 100 మి.లీ చొప్పున విజయ పాలు పంపిణీ చేసే పైలట్ ప్రాజెక్టును ములుగు జిల్లాలో ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని మంత్రి సీతక్క సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణా కాలనీ అంగన్వాడీ కేంద్రంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పోషకాహార లోపాన్ని అధిగమించి, తెలంగాణ రాష్ట్రాన్ని పోషకాహార లోప రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు.

మొదటి పేజి తరువాయి

## సౌదీ బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం...

రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మంత్రివర్గం తీర్మానించింది. మక్కా నుంచి మదీనాకు యాత్రికులను తీసుకువెళుతున్న బస్సుకు ప్రమాదం జరిగిన దుర్ఘటనలో 45 మంది మృతి చెందిన విషయం విదితమే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ఈ ఘటనపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది. ప్రభుత్వ ప్రతినిధి బృందంగా మంత్రి అజారుద్దీన్, మజ్లిస్ ఎమ్మెల్యే, మరియు మైనార్టీ విభాగానికి చెందిన ఒక అధికారి వెంటనే సౌదీ అరేబియాకు వెళ్లాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. మరణించిన వారి కుటుంబ సభ్యుల అభీష్టం మేరకు మృతదేహాలను అక్కడే మత సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించడానికి, ఒక్కో బాధిత కుటుంబం నుంచి ఇద్దరు కుటుంబ సభ్యులను సౌదీ అరేబియాకు తీసుకువెళ్లడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 నుంచి ఢిల్లీ-షాంఘై మధ్య నాన్‌స్టాప్ విమానాలు

దాదాపు ఆరేళ్ల విరామం తర్వాత చైనాకు మళ్లీ తమ సర్వీసులను నడుపుతున్నట్టు వెల్లడించింది. వచ్చే ఏడాది (2026) ఫిబ్రవరి 1 నుంచి ఢిల్లీ, చైనాలోని షాంఘై నగరాల మధ్య నాన్‌స్టాప్ విమానాలను నడపనున్నట్లు తెలిపింది. ఈ మార్గంలో వారానికి నాలుగు సార్లు బోయింగ్ 787-8 విమానాలతో సేవలు అందిస్తామని ఎయిరిండియా పేర్కొంది. ఈ విమానంలో బిజినెస్ క్లాస్‌లో 18 ఫ్లాట్ బెడ్ సీట్లు, ఎకానమీ క్లాస్‌లో 238 విశాలమైన సీట్లు అందుబాటులో ఉంటాయని వివరించింది. అంతేకాకుండా, అవసరమైన అనుమతులు లభిస్తే 2026లోనే ముంబై నుంచి కూడా షాంఘైకి నాన్‌స్టాప్ సర్వీసులను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఈ సర్వీసుల పునఃప్రారంభంపై ఎయిరిండియా సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ మాట్లాడుతూ, "ఇది కేవలం ఒక కొత్త మార్గాన్ని ప్రారంభించడం కాదు. రెండు గొప్ప ప్రాచీన నాగరికతలు, ఆధునిక ఆర్థిక శక్తుల మధ్య ఇదొక వారధి వంటిది. వాణిజ్యం, విద్య, వైద్యం, సాంస్కృతిక రంగాల్లో ప్రయాణికులకు అవకాశాలు కల్పిస్తున్నందుకు సంతోషంగా ఉంది" అని అన్నారు. 2020 ప్రారంభంలో నిలిచిపోయిన విమాన సంబంధాలను పునరుద్ధరించేందుకు ఇటీవల భారత్-చైనా మధ్య కుదిరిన దౌత్య ఒప్పందాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సర్వీసుల కోసం దశలవారీగా బుకింగ్స్ ప్రారంభిస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. కాగా, ఇటీవలే ఇండిగో సంస్థ కూడా ఢిల్లీ నుంచి చైనాలోని గ్వాంగ్‌జౌకు రోజువారీ విమాన సర్వీసులను ప్రారంభించిన విషయం తెలిసిందే.

## మరణశిక్షపై తొలిసారిగా స్పందించిన షేక్ హసీనా

రాజకీయంగా అంతం చేయాలనే దురుద్దేశంతోనే ఈ కుట్ర పన్నారని" ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూనస్ పాలనలో దేశంలో ప్రజా సేవలు కుప్పకూలాయని, శాంతిభద్రతలు క్షీణించాయని ఆమె విమర్శించారు. గతేడాది జరిగిన ఆందోళనల్లో ఇరువర్గాల మరణాల పట్ల తాను విచారం వ్యక్తం చేస్తున్నానని, అయితే నిరసనకారులను చంపమని తాను గానీ, తన పార్టీ నేతలు గానీ ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హసీనా స్పష్టం చేశారు. తనపై మోపిన ఆరోపణలను సరైన న్యాయస్థానం ముందు ఎదుర్కోవడానికి తాను భయపడనని తెలిపారు. ఈ కేసును హేగ్‌లోని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) ముందు విచారణ జరపాలని తాను తాత్కాలిక ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నానని, అక్కడ తాను నిర్దోషిగా బయటకు వస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఐసీసీ విచారణ జరిపితే తమ మానవ హక్కుల ఉల్లంఘనలు బయటపడతాయనే భయంతోనే తాత్కాలిక ప్రభుత్వం తన సవాల్‌ను స్వీకరించడం లేదని ఆమె ఆరోపించారు.

## సౌదీ అరేబియా ప్రమాదం... ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి

సౌదీ అరేబియా ప్రభుత్వ అధికారులతో భారత ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని ఆయన తెలిపారు. మదీనా-మక్కా రహదారిపై జరిగిన బస్సు ప్రమాదంలో భారతీయులు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు అన్నారు. రాయబార కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. అధికారులు ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు సేకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు కిరణ్ రిజిజు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్ట సమయంలో వారికి దేవుడు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

## ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్... సజ్జనార్ కు పవన్ కల్యాణ్ అభినందనలు

అమరావతి : ప్రముఖ పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం టీవీ' నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులను, నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌ను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్న పైరసీపై ఉక్కుపాదం మోపడం స్వాగతించదగ్గ పరిణామమని ట్వీట్ చేశారు. "సినిమా పైరసీ ముఠాను అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీ సజ్జనార్ కి అభినందనలు. డబ్బుల రూపంలోనే కాదు, సృజనాత్మకతనూ పెట్టుబడిగా పెట్టి నిర్మించే సినిమాలను విడుదలైన రోజునే ఇంటర్నెట్ లో పోస్ట్ చేస్తున్న ముఠాల వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. సినిమా విడుదలే ఒక మహా యజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శకనిర్మాతలకు సాధ్యం కావడం లేదు. పైరసీలో కీలకంగా ఉన్న ఐబొమ్మ, బప్పమ్ వెబ్ సైట్ల నిర్వాహకుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, అతనితోనే వాటిని మూయించివేయడం స్వాగతించదగ్గ పరిణామం. పోలీసులకు సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు బృందం చేసిన ఆపరేషన్ విజయవంతమైంది. ఈ ఆపరేషన్లో భాగమైన పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీసజ్జనార్ కు అభినందనలు తెలియచేస్తున్నాను. బెట్టింగ్ మాఫియా, పొంజీ స్కీమ్స్ లాంటివాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, వాటి వల్ల ప్రజలు ఏ విధంగా ఆర్థికంగా చితికిపోతున్నారో సజ్జనార్ చైతన్యపరుస్తున్నారు. ఆయనతో ఓ సందర్భంలో సమావేశమైనప్పుడు పొంజీ స్కీమ్స్ మూలంగా ప్రజలు ఆర్థికంగా ఏ విధంగా మోసానికి గురై నష్టపోతున్నారో వివరించారు. అలాగే బెట్టింగ్ యాప్స్ ను నియంత్రించేందుకు సజ్జనార్ చేపట్టిన కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లోనూ కదలిక తీసుకువచ్చింది. ఆయన నేతృత్వంలో చేపట్టే చర్యలు కచ్చితంగా తెలుగు సినిమాకే కాదు యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయి" అని పవన్ కల్యాణ్ వివరించారు.

## అంగన్వాడీ చిన్నారుల కోసం ప్రభుత్వం సరికొత్త స్కీమ్.. దేశంలోనే తొలిసారిగా..

"అభివృద్ధిలో వెనుకున్న ములుగు జిల్లాను ఈ కార్యక్రమానికి పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకోవడం జరిగిందని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమం విజయాన్ని బట్టి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. ఈ విజయవంతానికి అంగన్వాడీ టీచర్లు చురుకైన పాత్ర పోషించాలని మంత్రి సూచించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలు పనిచేసేలా అంగన్వాడీ టీచర్లు అంకితభావంతో కృషి చేయాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులను కలిసి అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించాలని కోరారు.

నిర్లక్ష్యం చేస్తే ఆస్తుల జప్తు

మంత్రి సీతక్క ఇదే వేదికపై వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే పిల్లలకు గట్టి హెచ్చరిక చేశారు. "తల్లిదండ్రులను ఎవరైతే పిల్లలు నిర్లక్ష్యం చేస్తారో వారి నుండి ఆస్తులను జప్తు చేసి తల్లిదండ్రుల పేరు మీదకు మార్చడం జరుగుతుందని తెలిపారు

బాల్య వివాహాలు వద్దు

అనంతరం బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాలపై ఏర్పాటు చేసిన పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. బాల్య వివాహాలు పిల్లల అభివృద్ధికి విఘాతమని, ములుగును బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.

## సౌదీలో బస్సు ప్రమాదం.. రంగంలోకి కేటీఆర్.. మైనార్టీ నేతలకు కీలక ఆదేశాలు


కుటుంబాలకు అండగా నిలవడానికి తెలంగాణ బీఆర్ఎస్ నాయకత్వం అప్రమత్తమైంది. ప్రమాద సమాచారం అందిన వెంటనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు, అవసరమైన సహాయ చర్యలను పరిశీలించేందుకు సౌదీకి వెళ్లాలని బీఆర్ఎస్ మైనార్టీ నేతలకు కేటీఆర్ సూచించినట్లు సమాచారం. ఈ క్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీతో సహా పలువురు సీనియర్ మైనార్టీ నేతలతో కేటీఆర్ ఫోన్‌లో మాట్లాడి అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చినట్లు తెలిసింది.

పిల్లర్స్ తవ్వితే.. కుంగిన 5 అంతస్తుల భవనం..

కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మైనార్టీ నాయకుల ప్రత్యేక బృందం సౌదీకి బయలుదేరేందుకు ఏర్పాట్లు ప్రారంభించింది. పరిస్థితులు తెలుసుకుని బాధిత కుటుంబాలతో సమన్వయం చేసేందుకు ఈ బృందం అక్కడికి వెళ్లనుంది. ఇదిలా ఉండగా, సౌదీ బస్సు ప్రమాదంపై తెలంగాణ హజ్ కమిటీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ఘటనలో 45 మంది మృతి చెందినట్లు హజ్ కమిటీ స్పష్టం చేసింది. మరణించిన వారంతా హైదరాబాద్‌కు చెందినవారేనని వెల్లడించింది. సౌదీ ప్రమాదంతో మైనార్టీ సంఘాలలో తీవ్ర విషాదం నెలకొన్న నేపథ్యంలో, బాధిత కుటుంబాలకు సహాయ చర్యలను వేగవంతం చేయడానికి ప్రభుత్వ

# విశాఖ ఉక్కుపై ప్రభుత్వం కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించినట్లు తెలిపింది. ఇక ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్‌ను 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు సోదాహరణగా వివరించింది. దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాలు ఈ ఆర్థిక సాయం అందించినట్లు ప్రకటించింది.

### ఇంతకీ ఏం జరిగిందంటే..

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇది కార్మికుల్లో ఆందోళనకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాలు చెల్లిస్తామని ఆ సర్క్యులర్‌లో యాజమాన్యం పేర్కొన్నట్లు కార్మిక సంఘాలు చెబుతున్నాయి. దీని వల్ల నష్టపోతామని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. దాంతో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు(సోమవారం) ఉక్కు కార్యాలయం ముట్టడికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేది లేదని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. తాజాగా విశాఖ ఉక్కు యాజమాన్యం తీసుకొచ్చిన ఆదేశాలతో ప్రస్తుతం ఈ వివాదం రేగింది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో తమందరికీ యాజమాన్యం పూర్తి జీతాలు అందజేసిందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. నవంబర్ నుంచి మాత్రం అందుకు భిన్నంగా జీతాలు చెల్లింపు ఉంటుందని యాజమాన్యం చెబుతోందని కార్మిక సంఘాలు అంటున్నాయి. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాల చెల్లింపులు ఉంటాయని సంస్థ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేయడంపై వారంతా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా 100 శాతం ఉత్పత్తి జరిగితేనే 100 శాతం జీతాలు ఇస్తామని యాజమాన్యం ఉత్తర్వుల్లో పేర్కొందని చెబుతున్నారు. దాని వల్ల తాము నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు కార్మికులు. ముడి పదార్థాలు సరిగ్గా అందుబాటులో లేవని.. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. దీని వల్ల లక్షిత ఉత్పత్తి సాధించడం సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. ముడి సరకు అందుబాటులో ఉండి.. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉంటే.. ఉత్పత్తి సాధ్యమవుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. అలాంటి వేళ.. ప్రభుత్వం విశాఖ ఉక్కుపై కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దు

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పరిమితికి సంబంధించి సుప్రీంకోర్టు సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. వచ్చే నెలలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం పరిమితికి మించకుండా చూడాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఒకవేళ రిజర్వేషన్ కోటా పరిమితులను ఉల్లంఘిస్తే ఎన్నికలను నిలిపివేయాల్సి వస్తుందని హెచ్చరించింది. 2022లో జేకే బాంథియా కమిషన్ తన నివేదికలో? ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ)కు 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిఫార్సు చేసింది. దానికంటే ముందున్న పరిస్థితి ప్రకారం మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని జస్టిస్ సూర్యకాంత్?, జస్టిస్? జోయ్?మాల్యా బాగ్చిలతో కూడిన సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అయితే మహారాష్ట్ర సర్కార్? తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యర్థన మేరకు తదుపరి విచారణను నవంబర్ 19కి వాయిదా వేసింది. అయితే ఎన్నికల్లో రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని స్పష్టం చేసింది. "ఇప్పటికే ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, కోర్టు తన ఆర్డర్?ను నిలిపివేయాలన్నదే పిటిషన్ సారాంశమైతే, మేము ఎన్నికలను నిలిపివేస్తాం. ఈ సర్వోన్నత న్యాయస్థానం అధికారాలను మీరు పరీక్షించవద్దు. రాజ్యాంగ ధర్మాసనం నిర్దేశించిన 50 శాతం రిజర్వేషన్ పరిమితిని మేము ఎప్పుడూ పెంచాలని అనుకోలేదు. ఈ ధర్మాసనంలో కూర్చున్న మేము అలా చేయలేము కూడా. బాంథియా కమిషన్ నివేదిక ఇప్పటికీ సబ్?-జ్యూడిస్? పరిధిలో ఉంది. అందుకే అంతకు ముందు ఉన్న పరిస్థితి ప్రకారం ఎన్నికలు నిర్వహించడానికి మేము అనుమతిస్తున్నాం" అని మహారాష్ట్ర సర్కార్?కు సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

### ఒకప్పుడు 70 శాతం మేర రిజర్వేషన్లు ఉన్నాయిగా!

కొన్ని సందర్భాల్లో మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో 70 శాతానికి మించి రిజర్వేషన్లు ఇచ్చారని పేర్కొంటూ దాఖలైన పిటిషన్లపై కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలకు నామినేషన్ దాఖలు సోమవారంతో ముగిసిందని, సుప్రీంకోర్టు మే 6వ తేదీన ఇచ్చిన ఉత్తర్వును పరిగణనలోకి తీసుకునే ఈ ఎన్నికలు నిర్వహించడానికి మహారాష్ట్ర సర్కార్ సిద్ధమైందని తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన జస్టిస్ బాగ్చి కీలక వ్యాఖ్యలు చేశారు. "మాకు పరిస్థితిపై పూర్తి అవగాహన ఉంది. బంథియా కమిటీ నివేదికకు ముందు ఉన్న పరిస్థితులు కొనసాగవచ్చని మేము సూచన చేశాం. అయితే దీని అర్థం 27 శాతం రిజర్వేషన్లు అన్ని వర్గాలకు వర్తింపజేయాలనా? ఒక వేళ అదే జరిగితే, మేము ఇప్పుడు



ఇచ్చిన ఆదేశాలు, గతంలో ఇదే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు విరుద్ధం అవుతుంది" అని పేర్కొన్నారు.

### మహారాష్ట్ర లోకల్ బాడీ ఎలక్షన్స్?

మహారాష్ట్రలోని 246 మున్సిపల్ కౌన్సిల్స్?, 42 నగర పంచాయితీలకు 2025 డిసెంబర్? 2న ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. దీని ప్రకారం, నవంబర్? 10-17 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఇచ్చారు. దీని తర్వాత నామినేషన్ విత్?డ్రా చేసుకోవడానికి నవంబర్? 25 వరకు గడువు ఇచ్చారు. దీని తర్వాత నవంబర్? 26న అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ విడుదల చేస్తారు. డిసెంబర్? 2న ఎన్నికలు అయిన తర్వాత డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# పగబట్టిన వాన దేవుడు.. నేడు, రేపు దంచికొట్టుడే!

మొదటి పేజి తరువాయి

నేటి నుంచి తమిళనాడు, కేరళలో భారీ వర్షాలు పడనున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సోమవారం, మంగళవారం భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. దీని ప్రభావంతో నేడు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. అలాగే ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచనలు జారీ చేసింది. రేపు కూడా నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాల అవకాశముంది. ప్రకాశం,శ్రీసత్యసాయి ,వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా ప్రాంతాల్లో గంటకు 35 నుంచి 55కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని అమరావతి



వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇక ఉత్తర కోస్తాలో పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వాయవ్య భారతం నుంచి వీస్తున్న గాలుల ప్రభావంతో కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో చలి పెరిగింది. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఆరు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. దీంతో నేడు, రేపు రెండు రోజుల్లో చలిగాలులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇక నవంబర్ 21న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. దీని ప్రభావంతో నవంబర్ 24 నుంచి 27 తేదీల మధ్య కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

### తెలంగాణలో వాతావరణం ఇలా..

తెలంగాణలో మాత్రం పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రాత్రి ఉష్ణోగ్రతలు మరింత పడిపోతున్నాయి. కొన్ని చోట్ల 6 డిగ్రీలకు పడిపోయే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ క్రమంలో రాబోయే మూడు రోజులు 10 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్, వికారాబాద్, మెదక్, నిర్మల్, భూపాలపల్లి, ములుగు, మంచిర్యాల, వరంగల్ జిల్లాలలో 6 నుండి 10 డిగ్రీల లోపు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. సిర్పూర్.. 7.4, శేరిలింగంపల్లి.. 10, రామచంద్రాపురం.. 11.4, రాజేంద్రనగర్.. 11.9, చందానగర్.. 12.5 చొప్పున ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి.

# విద్యతో పాటు విలువలు, విశ్వాసం అదే 'పెహచాన్'

మొదటి పేజి తరువాయి

పెహచాన్‌ను ప్రారంభించాలనే ప్రేరణ ఎలా, ఎప్పుడు కలిగింది?

చదువుకునే రోజుల్లో దిల్లీలోని ఓ మురికివాడకు వెళ్లా. అక్కడ పది వేల జనాభా ఉంది. డబ్ల్యూహెచ్‌వో కార్యాలయం, సీఎం కార్యాలయం, రాష్ట్రపతి భవన్, పోలీస్ కమిషనరేట్, ఇండియాగేట్ వంటివి ఆ బస్తీ చుట్టూ ఉన్నాయి. అయినా ఆ బస్తీలో విద్యుత్తు, పాఠశాల, తాగునీటి వసతి, ఆసుపత్రి లేవు. స్థానిక చిన్నారులు మురికి కాలువలో ఈత కొడుతున్నారు. మత్తు పదార్థాలు తీసుకోవడం, యాచన, కూలి పనులతో గడిపేస్తున్నారు. వారి జీవితాలను ఎలాగైనా మార్చాలని అప్పుడే నిర్ణయించుకున్నా. "పెహచాన్? ది స్ట్రీట్? స్కూల్?"కు శ్రీకారం చుట్టాను. ఎలాంటి లాభాపేక్షలేని సంస్థ ఇది. క్రౌడ్? ఫండిగ్ చేసి పేద పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పిస్తున్నాం. ఈ సేవ కోసం హెహచాన్? యాప్? కూడా తీసుకొచ్చాం.

### మీ వీధి బడి దిల్లీ అంతటా ఎలా విస్తరించింది?

ఓ గుడి ముందున్న చెట్టు నీడలో పెహచాన్? పురుడు పోసుకుంది. బస్తీలోని తల్లిదండ్రులను ఒప్పించి పిల్లలకు చదువు చెప్పడం ప్రారంభించా. మొదట్లో పది మంది పిల్లలే వచ్చారు. వారికి పెన్నులు, నోట్ పుస్తకాలు, చాక్లెట్లు వంటి బహుమతులు ఇచ్చి పాఠాలు చెప్పడం ప్రారంభించా. కథలు చెప్పడం వల్ల పిల్లలు ఆసక్తి చూపేవారు. వారాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బోధన జరిగేది. ఆరు నెలలకు విద్యార్థుల సంఖ్య 150కి చేరింది. పదేళ్ల తర్వాత ప్రస్తుతం 1,700 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 1,200 మంది వాలంటీర్లు నాతో పని చేస్తున్నారు.

పెహచాన్?కి ముందు ఓ సాధారణ ఉద్యోగి మీరు. ఎప్పుడు మీ జీవితం మలుపు తిరిగింది? ఇప్పుడు ఎలా సాగుతోంది?

చదువుకునే వయసు నుంచే సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేవాడిని. బస్తీకి వెళ్లడం, అక్కడి పరిస్థితులను మార్చాలనే ఆలోచనతో ఉద్యోగాన్ని విడిచి సామాజిక సేవలోకి వెళ్లాను. నేను నడుపుతున్న బడుల్లో పిల్లలకు చదువే కాదు అనేక విషయాలను బోధిస్తున్నాం. సమాజానికి ఏదైనా చేయాలనుకునే వ్యక్తులకు పెహచాన్ ఎప్పటికీ స్వాగతం పలుకుతుంది. మా విద్యార్థులతో కలిసి ముచ్చటించవచ్చు. వారికి పాఠ్యాంశాలు బోధించవచ్చు. మాలాంటి సంస్థలను ప్రారంభించాలనుకునే వారికి మేము పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం.

### పెహచాన్ ఎలాంటి విద్యను అందిస్తోంది?

జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటే. చదువుకు దూరమైన పిల్లలను ఒకే చోట చేర్చి, ముగ్గురు లేదా నలుగురు విద్యార్థులను గ్రూపుగా చేసి ఒక వలంటీర్?ను కేటాయించి బోధిస్తున్నాం. పెహచాన్? సెంటర్లు సాధారణ పాఠశాలల మాదిరి కాదు. బలవంతపు చదువులు ఉండవు. బ్రిడ్జి స్కూళ్ల మాదిరిగా పాఠ్యాంశాలు ఉంటాయి. మా వద్ద మూడు రకాల విద్యార్థులుంటారు. కొందరు ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు వెళ్లిన తర్వాత కూడా మా సెంటర్లకు వచ్చి అదనపు స్కిల్స్ నేర్చుకుంటారు. మరికొందరు మధ్యలోనే చదువు మానేసిన వారు ఉన్నారు. పూర్తిగా పాఠశాల ముఖమే చూడని వారు మూడో రకం. వారికి అన్ని మెలకువలు నేర్పించి తిరిగి సాధారణ స్కూళ్లలో చేర్పిస్తుంటాం. 12వ తరగతి వరకు చదివిస్తున్నాం. కావాల్సిన విద్యతో పాటు విలువలు, విశ్వాసం ఇక్కడ నేర్పుతాం. విద్యార్థులు తమకు తాము స్ఫూర్తి పొంది జీవితంలో ఎదిగేలా సహాయపడాలని తరచూ మీరు చెబుతుంటారు. అలాంటి దార్శనికత ఉన్న విద్యార్థి ఎవరైనా పెహచాన్? కేంద్రంలో ఉన్నారా? మా తొలి కేంద్రంలో మూడో తరగతి విద్యార్థిగా చేరిన దీపక్ అలాంటి వాడే. తన జీనితాన్ని చక్కగా తీర్చిదిద్దుకున్నాడు. 2017లో




నేను ల్యాప్?టాప్?లో పనిచేసుకుంటుండగా ఓ అబ్బాయి నా వద్దకు వచ్చి ఇదేంటని ప్రశ్నించాడు. కంప్యూటర్ అని చెప్పడంతో, తనకొకటి కావాలని అడిగాడు. 12వ తరగతి పాసైతే కొనిస్తానని చెప్పాను. గతేడాది ఆ కుర్రాడు సీబీఎస్?ఈ 12వ తరగతిలో 86 శాతంతో ఉత్తీర్ణత సాధించాడు. ముందునాకే ఆ విషయాన్ని చెప్పాడు. ఉన్నత చదువు కోసం అతను దిల్లీ వర్సిటీలో చేరాల్సి వచ్చింది. అందుకు అతని తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. చాలా కష్టపడి వాళ్లను ఒప్పించాం. ప్రస్తుతం ఆయన డిగ్రీ రెండో ఏడాది చదువుతున్నాడు. అంతే కాదు దీపక్ వాలంటీరుగా కూడా పనిచేస్తున్నాడు. "రామోజీ ఎక్స్?లెన్స్ అవార్డుకు ఎంపికవ్వడం చాలా గర్వంగా ఉంది. ఆందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. యువత ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. మొత్తం ప్రపంచాన్ని మార్చేయడం ఒక్కరి వల్ల కాదు. తొలుత మీకు నచ్చిన అంశాన్ని ఎంచుకోవాలి. చదువు సమాజాన్ని మార్చగలదని నేను బలంగా నమ్ముతాను. ప్రస్తుతం ఎంతోమంది పేదలు విద్యకు దూరంగా ఉంటున్నారు. మీరు కనీసం ఒక్కరికైనా 'ఈచ్? వన్?, టీచ్? వన్?' పద్ధతిలో చేదోడువాదోడుగా నిలవాలి.

# అమెరికా నుండి ఎల్‌పీజీ దిగుమతికి ఒప్పందం...గ్యాస్ సిలిండర్ ధరపై ఎలాంటి ప్రభావం ఉండనుందంటే...

కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా నుండి ఎల్‌పీజీని దిగుమతి చేసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈమేరకు భారత ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు యూఎస్ ఉత్పత్తిదారులతో ఒప్పందం కుదుర్చుకున్నాయని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. " భారత ప్రజలకు అందుబాటు ధరలో ఎల్‌పీజీని అందించాలనే లక్ష్యంతో ప్రయత్నాలు వేగవంతం చేస్తున్నాం. ఎల్‌పీజీ సరఫరా వనరులను విస్తరించడంలో భాగంగా ఇది కీలక ముందడుగుగా నిలిచింది. ఈ నేపథ్యంలో, మన దేశ పబ్లిక్ సెక్టార్ చమురు సంస్థలు అమెరికాతో ఒక ముఖ్య ఒప్పందాన్ని పూర్తి చేశాయి. ఈ ఒప్పందం ఒక సంవత్సరం పాటు అమల్లో ఉండనుంది. మొత్తం 2.2 %మీూూ% ఎల్‌పీజీని అమెరికా నుంచి దిగుమతి చేసుకోబోతున్నాం. ఇది ప్రస్తుతం మన వార్షిక దిగుమతులలో దాదాపు 10% కి సమానం. యూఎస్ గల్ఫ్ కోస్ట్ నుంచే ఈ ఎల్‌పీజీ భారతదేశానికి రానుంది" అని హర్దీప్ సింగ్ ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ చేశారు. భారత మార్కెట్ కోసం అమెరికాతో కుదిరిన ఇది మొదటి నిర్మాణాత్మక, దీర్ఘకాలిక ఒప్పందం. దీనివల్ల యునైటెడ్ స్టేట్స్‌కు ప్రపంచంలోని అతిపెద్ద , వేగంగా ఎదుగుతున్న %ూా+% మార్కెట్లలో ఒకటైన భారత మార్కెట్‌కి కొత్త అవకాశాలు తెరుచుకున్నాయని పూరి '%శ%'లో చేసిన పోస్ట్‌లో స్పష్టం చేశారు. భారత ప్రజలకు సురక్షితమైన, చవకైన ను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్లోబల్ మార్కెట్‌లో ఇంధన ధరలు పెరిగినా, భారత వినియోగదారులపై ఆ ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కి విస్తృతంగా గుర్తింపు పొందిన ప్రపంచ రిఫరెన్స్ పాయింట్ అయిన మౌంట్ బెల్వియు బెంచ్‌మార్క్‌తో, ఈ ఒప్పందం ధర ర్ణయించబడిందని కేంద్రమంత్రి తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మిటెడ్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ మిటెడ్ బృందాలు ఇటీవల లీడింగ్‌లో ఉన్న ప్రొడ్యూసర్స్‌తో



ఒప్పందం కుదుర్చుకున్నాయని కూడా ఆయన వెల్లడించారు. అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరుగుతున్నందున భారత్‌లోని ప్రజలకు తక్కువ ధరకే ఎల్‌పీజీని అందించడంపై ప్రభుత్వం నిరంతరం దృష్టి సారించిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ప్రపంచ ధరలు 60 శాతానికి పైగా పెరిగినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉజ్వల లబ్ధిదారులు సిలిండర్‌కు రూ. 500-550 మాత్రమే చెల్లించేలా వీలుకల్పించారని, వాస్తవ ధర రూ. 1,100 దాటిందని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రజలకు నమ్మకమైన , సరసమైన ఇంధన సరఫరాలను అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న నిరంతర ప్రయత్నాలను అమెరికా దిగుమతి ఒప్పందం బలోపేతం చేస్తుందని ఆయన తెలిపారుఅమెరికా నుండి ఎల్‌పీజీ దిగుమతి ఒప్పదంతో ఇండియాలో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

విజేత

మంగళవారం- 18 - నవంబర్- 2025

# సంపాదకీయం

## రచయిత పాత్రల రహస్య బంధం

కల్పన కల్పనేబీ వాస్తవం వాస్తవమే. పాత్రలు పాత్రలేబీ వ్యక్తులు వ్యక్తులే. తెలియందెవరికి? అయితే పాఠకులు, రచయితలు కల్పిత పాత్రల్ని వాస్తవ వ్యక్తులుగా భావించటం ఒక కళారహస్యం. బాల్య కౌమారాల్లో, 'చందమామ' గహన మాంత్రిక గుహల్లో, అడవుల్లో... కల్పన కల్పనేబీ వాస్తవం వాస్తవమే. పాత్రలు పాత్రలేబీ వ్యక్తులు వ్యక్తులే. తెలియందెవరికి? అయితే పాఠకులు, రచయితలు కల్పిత పాత్రల్ని వాస్తవ వ్యక్తులుగా భావించటం ఒక కళారహస్యం. బాల్య కౌమారాల్లో, 'చందమామ' గహన మాంత్రిక గుహల్లో, అడవుల్లో కథానాయకుడే కాదు, ఈ చదివే పిల్లాడూ తిరుగాడేవాడు. అది రసాత్మక దూరం లేకపోవటం. ఆ దూరం లేనప్పుడు చదువరి కథ లోపలి మనిషే అవుతాడు. అలాగే రచయిత కూడా భావనా ప్రపంచంలో తన పాత్రలతో కలిసి తిరుగుతుంటాడు. అతని ఊహాలోక విహారాన్ని బట్టి ఆ తిరుగుడు ఉంటుంది. దాన్ని పుస్తకం మూసేసినట్టు ఆపేసి, వెలుపలికి వచ్చేవాళ్ల హాయి వేరు. అపారమైన కావ్య ప్రపంచంలో కవే బ్రహ్మ అని, అతని అభిరుచికి అనుగుణంగా ఆ ప్రపంచం ప్రవర్తిల్లుతుందని ఆనందవర్ధనుడు అనే ఆలంకారికుడు చెప్పాడు. సాహిత్య సృష్టి అనేది రెండో ప్రపంచం. ఆ ప్రపంచంలో అనేక పాత్రలు పుడతాయి, పెరుగుతాయి, మాట్లాడతాయి, ఏడుస్తాయి, నవ్వుతాయి. అవి రచయిత మనస్సులో పుట్టి, పాఠకుల మనస్సులో నివాసం ఏర్పరచుకుంటాయి. ఇక్కడే తెలిపిన విశేషమైన సంగతి చెప్పుకోవాలి. పాత్ర నిర్మాణాన్ని రచయిత, పాఠకుల సహసృష్టిగా అతను భావించాడు. అంటే రచయిత చేసే రూపకల్పనతో పాటు పాఠకుడు ఆ పాత్రల స్వరూప స్వభావాలను తన ఊహలతో, నిర్ధారణలతో కలిపి ఏర్పరుచుకుంటాడన్నమాట. అది రచయిత కల్పనకి కాస్త వేరుగా ఉండవచ్చు. ఒక పాత్ర ప్రవర్తన లేదా మొత్తం వాచకం కూడా రచయితకి పెడగా విభిన్న పాఠకులకి విభిన్నంగా తోచవచ్చు. అంటే పాత్రల భిన్న కోణాలతో పాటు వాటిని గమనించే పాఠకుల దృష్టి కోణం కూడా ఉంటుంది. కథ లేదా నవల రచనాక్రమంలో రచయిత అంతరంగంలో జరిగే రసచర్య బహుశా అందరికీ తెలియకపోవచ్చు. రచయిత పాత్రను సృష్టించటం అంటే అతని మనస్సులో ఒక కొత్త ప్రాణి జన్మించటమే. అతను తన ఆలోచనలతో, అనుభవాలతో, సమాజ పరిశీలనతో పాత్రల్ని రూపొందించి, జీవరేఖ దిద్దుతాడు. ఈ క్రమంలో రచయిత, పాత్రల మధ్య ఒక ఒక ఆత్మీయ సంబంధం నెలకొంటుంది. అవి అతని మనస్సులో సజీవంగా తిరుగాడుతుంటాయి. ప్రపంచంలో మన ఆత్మీయులు కళ్లముందు లేకున్నా మానసిక ప్రపంచంలో ఉంటారు. అది ద్వితీయ వాస్తవికత (%వఓశీఅఒ అట్లాగే ఈ క్రమంలో రచయిత తన పాత్రతో 'మాట్లాడుతూ' ఉంటాడు. పాత్ర రచయితతో మాట్లాడుతుంది. రచయితకు, అతని పాత్రలకు మధ్య 'సంభాషణ' సాహిత్య సృష్టిలో ఒక మర్మం. ప్రారంభంలో పాత్రలు రచయిత ఆజ్ఞకు లోబడి నడుస్తాయి. కథనం లోతుకు వెళ్లే కొద్దీ, మారే కొద్దీ అవి రచయిత కాదనలేని విధంగా స్వతంత్ర వర్తన కోరుకుంటాయి. రచయిత అనుకున్న ముగింపును పాత్ర కాదనవచ్చు కూడా! అది రచయితకీ సంతోషమే. సృజన క్రమంలో ఈ అన్యోన్యచర్య మానసిక సంక్లిష్ట విశేషం. పాత్రలు, రచయిత ఎదురుబొదురుగా నిలబడే సృజనాత్మక వాదోపవాద సందర్భాలు తెర వెనుక అత్యంత రసవత్తర ఘట్టాలు. కథలో గమ్య గమన సుస్థిర జ్ఞానం గల రచయితలకైతే ఆయా పాత్రల జీవన యాత్ర మొత్తం మనోగతమే. ఎక్కడా అది బెసగదు. మొదటినుంచి చివరదాకా ఆ మనోగతి చొప్పున అవి సాగిపోతాయి. నాబోటి అసంతృప్త రచయిత, యజమాని లాగా ఆ పాత్రని కాసేపు అటు తిరగమంటాడు, అంతలోనే ఇటు మెల్లగా నడవమని, కాదు కాదు, అటు లగెత్తమని, ఇదుగో ఈ మాటలు కాదు, ఆ పలుకులు వల్లించమని నానా తిప్పలు పెడతాడు. చూసి చూసి, 'ఇక చాల్లే సంబడం' అని అది తోచిన నాలుగు ముక్కలు చెప్పేసి, 'వీడ్కోలు' చెప్పి నచ్చిన దారిన వెళ్లిపోతుంది. ఇక సదరు 'యజమాని' హాయిగా పడక్కుర్చీలో జేరగిల బడతాడు! కనుకనే రచనాక్షేత్రంలో కొంత దూరం వెళ్లినాక, పాత్రలు తమ మాట వినటం లేదని, వాటి దారి అవి చూసుకున్నాయనీ రచయితలు అనటం కద్దు. హృదయానుభూతి గాఢత గల రచయితకు, అతని పాత్రలకు మధ్య ఒక మానసిక, భావోద్వేగ సంబంధం ఏర్పడుతుందనుకుంటాను. విశిష్ట పాత్రలు రచయితకు కోల్పోరాని వాస్తవ వ్యక్తులుగా, అంతరంగ స్నేహితులుగా మారతాయి. కనుమోడ్పులో, మెలకువలో అతని పక్కనే ఉంటాయి. వాటి ఊపిరి అతనికి సోకుతుంటుంది. రచన ముగిసినా ఆ బంధం తెగదు. అట్లా పాత్రలతో ఆ ఆత్మీయత చదువరులకూ ఏర్పడుతుంది. వాటిని వాళ్లెప్పటికీ కోల్పోరు. ఇక నైపుణ్యం గల నిర్మమకార రచయితలు సాధారణంగా తమ పాత్రలతో వ్యక్తిగత భావోద్వేగాలను మేళవించరు. కథనం మీద వాటి 'పెత్తనం' ఒప్పుకోరు. అక్కడ వాళ్లకున్న బాధ్యత పాత్రలను ఉన్నవి ఉన్నట్లు చూపించటం మాత్రమే గాని వాటితో కలిసి మెలగటం కాదు. కనుక వాటి ఊపిరి తాకనంత కాస్త ఎడంగా నిలబడతారు. అది దోసతీగ బంధం. అది దీన్నే 'అంటే పాత్రల సంవేదనలతో రచయిత తన భావోద్వేగాలను మేళవించకపోవటం. ఈ 'రసాత్మక' దూరం పాత్రలను మరింత సమంగా చిత్రించేటందుకు సాయపడవచ్చు. కాగా, వృత్తిపర/ వ్యాపార రచయితలకు పాత్రలతో యాంత్రిక సంబంధం తప్ప ఎలాంటి హృదయ సంబంధం ఉండదు. అది వాళ్లు పాత్రలకు ఆమడ దూరంలో నిలబడతారు. 'అవసరం' అనుకుంటే వాటిని నయానా భయానా ఏ ఏట్లోనో దూకించగలరు! సానుకూల పాత్రలు రూపొందే క్రమంలో ఉన్నత వ్యక్తిత్వాన్ని సంతరించుకుంటాయి. రచయితే అలా రూపొందించినా ఆ పాత్రల్లోని విలక్షణత వ్యతిరేక క్రమంలో రచయిత మీద తిరిగి ప్రభావం చూపించవచ్చు. అతని వ్యక్తిత్వాన్ని అంతో ఇంతో మెరుగు పరచవచ్చు.

## మాయమైపోతున్న మనిషి


మనిషి నడక చిత్రంగా ఉంటుంది. అతను ముందుకు వెడుతున్నాననుకుంటాడు, కానీ అతనికి తెలియకుండానే అడుగులు వెనక్కి పడుతూ ఉంటాయి. అది తెలుసుకునే లోపల జరగాల్సిన నష్టం జరిగిపోతూ ఉంటుంది. ఉదాహరణకే చూడండి: మనిషి పుడుతూనే మనిషి కాలేదు. ఇతర జంతుజాలంలానే తనూ పుట్టాడుబీ తనలాంటివాళ్ళతో గుంపు కట్టాకే మనిషయ్యాడు, పదిమందిలో ఒకడిగా ఉంటేనే తనకూ, పదిమందికీ కూడా భద్రత అని తెలుసుకున్నాడు. గణంగా మారాడు, సమాజంగా ఎదిగాడు, రాజ్యంగా అవతరించాడు, సామ్రాజ్యంగా విస్తరించాడు. మళ్ళీ తనే దేశంగా మారే క్రమంలో సరిహద్దులు గీసుకుని సాటి మనుషుల్ని దూరం పెట్టే తిరోగమనమూ చిత్తగించాడు. మనిషి హోమోసేపియన్స్ పేరిట ఆధునిక మానవుడిగా అవతరించే నాటికే ఈ భూగోళం సువిశాలం. భూమ్మీద మానవ జనాభా లక్షల సంఖ్యకు చేరడానికి కూడా చాలా కాలం పట్టిందని శాస్త్రవేత్తలు అంటారు. మనుషుల గుంపుల మధ్య అనంతమైన దూరం ఉండేది. ఆ దూరాన్ని తరించడానికి కాలాన్ని జయించవలసివచ్చేది. ఆయుర్దాయం ముప్పై, నలభయ్యేళ్ళను మించేది కాదు కనుక, అందుకొక జీవితకాలం కూడా చాలేది కాదు. గణాల మధ్య అల్లుకున్న బంధుత్వాలు, ప్రేమలు, స్నేహాలు దూరాల్ని చెరిపి మనుషులను మానసికంగా దగ్గర చేసేవి. పసిఫిక్ మహాసముద్రంలోని ట్రోబ్రియాండ్ దీవిజనం నౌకల మీద వెళ్ళి వెయ్యి మైళ్ళదూరంలో ఉన్న గణబంధువుల్ని కలిసి వాళ్ళకు కానుకలు ఇచ్చి రావడాన్ని ఒక పవిత్రమైన యజ్ఞంలా ఎలా జరిపేవారో ప్రముఖ మానవ శాస్త్రవేత్త బోనిస్లా మలినోవ్‌స్కీ రాస్తాడు. విచిత్రంగా, వాటికి 'కులయాత్ర'లని పేరు. తరగని దూరాలు ఉన్నప్పుడు మానసికంగా మమతలు పెంచుకుంటూ దగ్గరగా ఉన్న మనుషులు, దూరాలు మాయమై భౌతికంగా దగ్గరగా ఉన్నా కూడా దూరమయ్యే స్థితికి చేరుకున్నారు. మహానగరాలు, పట్టణాలలో బహుళ అంతస్తుల గృహ సము దాయాల్లో ఏళ్ల తరబడిగా కలసి ఉంటున్నా ఒకరికొకరు తెలియని పరిస్థితికి వచ్చారు. తమ ఉమ్మడి భద్రత కోసం, తమను కలిపి ఉంచడం కోసం తమే సృష్టించుకున్న వ్యవస్థలే తమను విడదీసేవయ్యాయి. బ్రిటిష్ ఏలుబడిలో న్యాయస్థానాల ఏర్పాటు జరిగిన తర్వాత చిన్నాచితకా వివాదాలపై కూడా కోర్టుకు వెళ్ళడం ఎలా వేలంవెర్రిగా మారిందో, చివరికది కుటుంబ సభ్యుల్లోకి కూడా పాకి ఉమ్మడి కుటుంబ వ్యవస్థను ఎలా ఛిద్రం చేసిందో ఆ కాలపు ఉదంతాలు కళ్ళకు కట్టిస్తాయి. ఓ కుటుంబంలో ఆస్తి తగాదా పుట్టి ఏకంగా తల్లీ, కొడుకులే కోర్టు కెక్కారట. వాయిదాకు పొరుగూరు వెళ్లవలసి వచ్చి నప్పుడు ఇద్దరూ కలిసే వెళ్ళేవారట. ఒకే సత్రంలో దిగేవారట. కొడుకు బయట ఎక్కడా భోజనం చేయడు కనుక తల్లే వండిపెట్టేదట! రాను రాను,



శాస్త్రసాంకేతిక విజ్ఞానాల చేతిలో మనుషులు మరబొమ్మలయ్యారు. బంధుత్వాలూ, స్నేహాలూ ముఖాముఖీ అభివ్యక్తికి దూరమై మొబైల్ తెరకు పరిమితయ్యే పలకరింపులవుతున్నాయి. సాహిత్య రంగానికే వస్తే, 'పాట' దశను దాటి 'రాత' దశకు చేరడాన్ని పురోగమనంగా చెప్పుకోవడం పరిపాటి అయింది. కానీ నిజానికి పాటే కాదు, ఆట కూడా సమూహ చింతన నుంచి, సమష్టి చైతన్యం నుంచి పుడితేబీ రాత వైయక్తిక స్పందన నుంచి పుట్టింది. సమూహం నుంచి విడివడి మనిషి ఒంటరి అయ్యే ఆ పరిణామాన్ని పురోగమనమనాలో, తిరోగమనమనాలో తేల్చుకోలేక పోవడమే మానవ జీవనంలోని మహా వైచిత్రులలో ఒకానొకటి. 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడూ/మచ్చుకైనా లేడు చూడూ' అనే పాట కొద్ది రోజులుగా తెలుగునాట వాడవాడలా వినిపిస్తూ, గుండె గుండెనూ తట్టిలేపడం చూశాం. తనే నిలువెత్తు పాటగా మారి, జనంలోకి వెళ్ళి, మనిషి మనిషిలో మోగి హఠాత్తుగా మన మధ్య నుంచి మాయమైన మనకాలపు పాటల గంధర్వుడు అందెశ్రీ కట్టిన పాట అది. 'ఆత్మీయ బంధాల ప్రేమ సంబంధాల దిగజారుతున్నడోయమ్మా... అవసరాలకు మనిషి సృష్టించిన రూపాయి చుట్టూ తిరుగుతున్నడమ్మా... కదిలె విశ్వం తనా కనుసన్నలో నడువా, కనుబొమ్మ లెగరేసి కాలగమనం లోన' మనిషి మాయమై పోతున్నడమ్మా అని హెచ్చరిస్తున్న ఆ పాట నిజానికి సందేశ పరంగా మానవ జాతీయ గీతాలలో ఒకటి కాదగినదీ, విశ్వవేదిక మీద వినిపించవలసినదీ.

## పేదల బతుకు జ్వాల... సిందూరం

కొన్ని దశాబ్దాలుగా ఒక సిద్ధాంతాన్ని నమ్ముకొని, ఎన్నో ఆటుపోట్ల సంద్రాలను ఎదురీదుతూ, దాని పునాదులపైనే జీవన నివాసాన్ని నిర్మించుకొని, కార్ల్ మార్క్స్ కమ్యూనిస్ట్ సమానత్వపు సమాజాన్ని సంకల్పిస్తూ, దానికై ఆలోచిస్తూ, దాన్నే అక్షరీకరిస్తూ, బతకడమంటే మామూలు విషయం కాదు..!




### రెండు మంచి బాల నవలలు..

నమ్ముకున్న సిద్ధాంతం పట్ల సమాజంలో సానుకూల, ప్రతికూల అంశాలు ఉన్నప్పటికీ బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో మార్పే ధ్యేయంగా ముందుకు కదలడమంటే, సవాళ్లను దాటుకుంటూ తమ ప్రయాణాన్ని ఆపకపోవడం అంటే అదో పెద్ద సమరపు సాహసమే అనాలి.

సమూహ.. ఒక వర్తమాన అవసరం..!

'పెట్టుబడి'కి కవితల కట్టుబడి..

ఉన్నం వెంకటేశ్వర్లు, ఉషలు ఇద్దరూ ఒక్కటై.. ఒకే జీవిత సిందూరపు కవిత్వమై.. మన మహాకవి శ్రీశ్రీ స్ఫూర్తితో మరో ప్రపంచం పిలిచిందంటూ 'పెట్టుబడి'కి కవితల కట్టుబడితో ఉద్యమించారు. "పనిచేసే వాళ్లు కష్టాల కొలిమిలో కాలుతుంటే చేయించుకునే వాళ్లు ఆకాశానికి ఎగబాకుతున్నారు. ఎందుకిలా జరుగుతోంది? అంటూ కొన్ని శతాబ్దాల పాటు నాగరికతలో నిగూఢమై ఉన్న ఈ ప్రశ్నను సంధిస్తూ తమదైన రీతిలో మనతో బలంగానే చర్చిస్తారు. 'దాస్ కేపిటల్' సారాంశంగా సాగిన ఈ కావ్య రచన మనల్ని ఓ శాస్త్రీయ ప్రపంచంలోకి తీసుకెళ్తూ ఆలోచింపజేస్తుంది. పుస్తకం తెరవడమే ఇక ఆలస్యం. పదండి ముందుకు..!

### అక్షర సిరి.. అందె శ్రీ

### అమ్మకపు సరుకుగా జ్ఞానం

'చదువు నేర్చి ఎదిగిన వాడే / సంపన్నుడూ జ్ఞానీ అన్నారు / అన్నీ సాధించాక తెలిసింది / అదీ ఒక అమ్మకపు సరుకని' ఇలా ఆరంభంలోనే సమాజంలోని నగ్న సత్యాలను బహిరంగంగానే ఆవిష్కరించారు. చదువు 'కొనడం' నేటి స్వతంత్ర భారతంలో కామన్ మ్యాన్‌కు చాలా కష్టమైన విషయమే. కనీసం తమ బతుకుల్లా తమ పిల్లల బతుకులు కాకూడదనీ, స్థాయికి మించిన అప్పులు చేస్తూ, అప్పుల ఊబిలో ఈదుతూ ... ఎన్నో అవమానాలకు గురవుతూ, లక్షల్లో కార్పొరేట్ ఫీజులు కట్టి మరీ చదివిస్తున్నారు తమ పిల్లల్ని.. కొన్ని కోట్ల మంది తల్లిదండ్రులు..!

### - అలిసి ఆగిన అందె శ్రీ కలం

### పిల్లులు సైతం పులులవుతాయి..

భూమి గుండ్రంగా ఉందని ప్రతిపాదించిన గెలీలియోను, సూర్యుని చుట్టూ భూమి తిరుగుతుందన్నందుకు కోపర్నికస్‌ను ఆనాటి అనాగరిక అజ్ఞాన సమాజం నిర్బంధాల చట్రంలో హింసించిన తీరును గుర్తు చేశారు. 'కుల మత కట్టడుల కుట్రలన్నీ / సొంత ఆస్తి కపట నాటక వేదికలే' అంటూ అనాదిగా చరిత్ర గుండెల్లో నిక్షిప్తమైన ఆవేదనా గేయాన్ని అక్షరావేశాల్లో వ్యక్తం చేశారు. ప్రైవేట్ పెట్టుబడిలో కరుడుగట్టిన రహస్యాన్ని స్వేదం మిగిల్చిన ఆకలి పోరాటానికి లాభం లేపే తరగని ఆరాటంలోని వాదానికి శ్రామిక వేదాన్ని కలగలిపి అద్భుతంగా వివరించారు. ఆకలి మాపే అవసరం కోసం అనంత విశ్వాన్ని శోధిస్తూ ఎదిగిన క్రమంలో సంపదంతా కొందరి సొంతమైతే.. అందరికీ వాటాకై పోటాపోటీ పెనుగులాటలో 'పిల్లులు సైతం పులులవుతాయి' అంటూ శతాబ్దాల రాపిడిలో శ్రమ విజయమే జ్ఞాన శాస్త్రమైందంటారు.

రక్తపు మడుగుల్లో పెరిగిన సంపద..

ఇక పెట్టుబడి విన్యాసాలలో భాగంగా 'కానరాని కథలన్నీ తవ్వి తీసి, తరతరాల చరిత్ర సారం వడకట్టి' రక్తపు మడుగుల్లో సంపద పెరిగిన విధానాన్ని 'దాష్టీకపు దౌర్జన్యపు ప్రజాస్వామ్యం'గా చెప్పుకొచ్చారు. సంఘర్షణల రంగస్థలంలో మన దారేదో మనమే వెతుక్కుంటూ, పెట్టుబడి పెట్టే కష్టాలపై పోరాడాలంటే ఉత్పత్తి సంపదల పంపిణీ తీరులో చెలరేగే ఘర్షణలపై గురి పెట్టి, మోసపు కట్టుబడి పంట సారాన్ని తెలుసుకోమంటున్నారు. 'చెప్పక దోచడం 'చట్టబద్ధం' / చెప్పి దాచడం 'న్యాయబద్ధం' / కాదు కూడదంటే తప్పదు యుద్ధం / వర్గ న్యాయమే వర్ణధర్మం / సొంత ఆస్తే సొంత ధ్యేయం" అంటూ అసలు రాజ్యాధికారం ఎవరిదని ప్రశ్నిస్తూ ... నిర్వచించని కొండంత ప్రశ్నను సంధించి నేటి ప్రజాస్వామ్యాన్ని విశ్లేషించమంటున్నారు.

### వంచక ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ?

"నిరుద్యోగ విపణి వీధిలో వెలిసిపోయిన 'ఆమె' వేతనం చట్టం"ఆడ" బతుకునొక భ్రమ"వంటి ఎన్నో పంక్తులు పాఠకుల్ని కాసేపు నిశ్శబ్ద వాతావరణంలో బలంగా ఆలోచించేలా చేస్తాయి. స్వేచ్ఛా బానిసత్వం ... వంచక ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ ఒక పచ్చి అబద్ధమంటూ గురించి మాట్లాడుతారు. "మంచిని ఓడించైనా / మందిని ముంచేసైనా / సంపదనే గెలిపించే" / ఓ వర్గపు మనుషుల గురించి / విజ్ఞానపు విజయమా? /అజ్ఞానపు ఆధిక్యమా?.. అంటూ ఘాటుగానే ప్రశ్నించారు.

### ఆకలిని చల్లార్చేది.. ఏ వేదం, ఏ నాదం?

ఆకలితో అలమటించే వాడికి వేదాంత బోధనలు ఎందుకు? పట్టెడన్నం చాలంటారు వివేకానంద కూడా ఓ సందర్భంలో.. ఇలాగే అన్నారు. 'కాలే కడుపులో / రగిలే ఆకలిని చల్లార్చేది / ఏ వేదం? ఏ నాదం? / శ్రమశక్తికి శ్రమ వాటా దక్కడం/ ఒక్కటేగా చక్కటి పరిష్కారం' అంటూ రచయితలు తమ తీర్పును వెల్లడించారు. సంపదకు ప్రాణం పోసే వాడికి / కటిక దారిద్ర్యమే మిగులుతుంటే, / దాన్ని పెట్టుబడిగా మింగేవాడికి / తరగని ఆస్తి ప్రాప్తిస్తున్న ప్రస్తుత ప్రజాస్వామ్య నాటకంలో కష్టజీవి రక్తం పీల్చే కీటకం గురించే ఈ పుస్తకం మొత్తం అల్లుకు పోయింది. పదేపదే "ఆలోచించి ఆచరించు / అదునులో స్పందించకపోతే / నీలో పదునే దిగజారుతుంద"నే సందేశాన్ని, మొత్తానికి బలమైన లెఫ్ట్ భావజాలాన్ని పాఠకులకు అందించారు రచయితలు.

### సత్యం వెంటనే కాలం ప్రయాణం

ఈ పుస్తకంలోని అన్నీ ఆలోచనలతో మనం ఏకీభవించినా, ఏకీభవించక పోయినా... తెలుసుకోవడంలో మాత్రం తప్పు లేదనిపించింది. పుస్తకమంతా చదివాక ఏది ఎంతవరకు అన్వయించాలో లేదా ఇంకా శోధించాలో పాఠకులే నిర్దేశించుకోవాలి. ఈ విశ్వమంతా శూన్యంలో విభిన్న ఆలోచనల సంఘర్షణల తాలూకు అన్వేషణ ప్రయాణమే కదా..! కాలం ఎప్పుడూ సత్యం వెంటనే ప్రయాణిస్తుంది. ఏదేమైనా ఆదిమ మానవుల కాలం నుంచి నేటి ఆధునిక సాంకేతిక యుగం వరకు మానవ పరిణామ కోణాన్ని ఒక దృక్పథంలో వివరించిన మరో మహాప్రస్థానం ఈ పుస్తకం. ఒక్క మాటలో చెప్పాలంటే..

## పెరుగుతున్న టెక్నాలజీ, కరుగుతున్న ఉద్యోగాలు.. సమతుల్యం సాధ్యం కాదా?

పాలకులు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ప్రయత్నించడం మంచిదే కానీ ఉపయోగించే సాంకేతికతో దేశంలో ఏర్పడే సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకుంటే మంచిది. నేడు ఏఐ అనే నూతన సాంకేతిక పరిజ్ఞానంతో యువత నిరుద్యోగంలోకి పోయి దేశంలో అశాంతి ఏర్పడే పరిస్థితులు రాకూడదు.


పేదల బతుకు జ్వాల... సిందూరం

ప్రస్తుతం ప్రభుత్వాల దృష్టి అంతా భారీ స్థాయి మెగా ఇండస్ట్రీస్ వైపుకే పోతోంది. పెద్ద పరిశ్రమలకు, అంతర్జాతీయ సంస్థలకు ఒకదాని తర్వాత ఒకటి ప్రోత్సాహకాలు సబ్సిడీలు, భూములు టారిఫ్ రాయితీలు లభిస్తున్నాయి. కానీ సాఫ్ట్‌వేర్ కంపెనీలు లక్షల మంది ఉద్యోగాలను తొలగిస్తున్నాయి. దీనికి కారణం ఏఐ అనే నూతన సాంకేతిక పరిజ్ఞానం. దీనివల్ల దేశంలో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయి. ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. మానవ మనుగడే భారంగా మారింది.

రెండు మంచి బాల నవలలు..

ఉపాధి కల్పనకు ఆమడదూరంలో..

పెట్టుబడిదారీ వ్యవస్థ ఉద్యోగ కల్పనలో ఎంత నిబద్ధత కలిగి ఉన్నదో ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని ప్రవేశపెట్టడమే తెలియజేస్తోంది. టెక్నాలజీ అనేది మనిషి శ్రమను తగ్గించడానికి దోహదం చేయాలి. కానీ మనిషికి జీవనాధార అవకాశాలను దూరం చేయడానికి దారి తీయకూడదు. కానీ పెట్టుబడిదారీ వ్యవస్థలో అదే జరుగుతోంది. కొత్త టెక్నాలజీని పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రవేశపెట్టినప్పుడు కార్మికుల ఉపాధి అవకాశాలు తగ్గి నిరుద్యోగానికి దారితీస్తుంది. దీనివల్ల ఆర్థిక వ్యవస్థలో ఆదాయ అసమానతలు పెరగడం, ఇది కొంతమం ది పెట్టుబడిదారుల చేతుల్లోకి పోవడం అశేష ప్రజానీకం వినియోగ స్థాయి పడిపోవడం డిమాండ్ తగ్గిపోవడం ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి



దిగజారిపోతుంది.

సమూహ.. ఒక వర్తమాన అవసరం..!

లక్షలాది ఉద్యోగాలు హరీ..

ఇటీవల కృత్రిమ మేధ వినియోగం వలన 14 వేల ఉద్యో గాలు పోతున్నాయని అమెజాన్ కంపెనీ తెలియజేసింది. ఇలా ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులు ఉద్యోగ కల్పనపై దృష్టి పెట్టకుండా ఆదాయాలను పెంపొందించుకునే దిశగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ నిరుద్యోగాన్ని పెంచుతున్నాయి. ఇప్పటికే అమెజాన్ నుంచి మైక్రోసాఫ్ట్ కంపెనీ వరకు ఉద్యోగాలు కోల్పోయే వారి సంఖ్య 80000 వరకు ఉంటుందని ఒక అంచనా. ఈ సంవత్సరమే 1.12 లక్షల ఉద్యోగస్తులను 218 కంపెనీలలో తొలగించడం జరిగింది. 2022లో 1.65 లక్షల మందిని 2023లో 2.64 లక్షలు 2024లో 1.53 లక్షల మందిని ప్రపంచవ్యాప్తంగా ఏఐ కారణంగా తొలగించడం జరిగింది.

అక్షర సిరి.. అందె శ్రీ

విశాఖలో గూగుల్ ఏఐ హబ్!

రాబోయే ఐదేళ్లలో 2026-2030 సుమారు లక్ష 30 వేల కోట్లతో దేశంలో మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌ని విశాఖపట్నంలో గూగుల్ ఏర్పాటు చేస్తోంది. ఏఐ అభివృద్ధికి కేంద్రంగా పనిచేయడంతో పాటు విశాఖపట్నం ఒక ప్రధాన కనెక్టివిటీ హబ్‌గా మారబోతోందని మన పాలకులు అంటున్నారు. ఎందుకంటే గూగుల్ విశాఖ సముద్రం అడుగున కేబుల్ మౌలిక సదుపాయాలను అక్కడకు తీసుకువచ్చి వాటిని ప్రపంచవ్యాప్త నెట్వర్క్‌తో అనుసంధానం చేయబోతోంది. అంటే గూగుల్ ఏఐ టెక్నాలజీని తీసుకురావడమే కాకుండా సముద్ర కేబుల్ నెట్వర్క్ కనెక్టివిటీ హబ్ ద్వారా డిజిటల్ మౌలిక సదుపాయాలను కూడా నిర్మిస్తుంది. దీనితో ఆసియా పసిఫిక్ ప్రాంతాలకు ప్రత్యక్ష సంబంధం ఏర్పడడమే కాకుండా దానితో వచ్చే హై స్పీడ్ ఇంటర్నెట్, ఇతర కంపెనీల డేటా సెంటర్లు విశాఖపట్నం రావడానికి అవకాశం ఏర్పడుతుంది. దీని ద్వారా రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయని చెబుతున్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ఉన్న గూగుల్ కంపెనీ శాఖల్లోని ఉద్యోగాల సంఖ్య 1,82,000 మాత్రమే.

ఏఐ, క్వాంటం పరుగుల పర్యవసానం!

రాబోయే రోజుల్లో ఏఐ కారణంగా మనదేశంలో 20 లక్షల సంప్రదాయ ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందని, కానీ సరైన అనుకూల వాతావరణాన్ని ముందు నుంచే ఏర్పాటు చేయగలిగితే కొత్తగా 80 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించవచ్చని కేంద్రం భావిస్తోంది. అందుకోసమే మూడో తరగతి నుంచి విద్యను ఏఐతో అనుసంధానం చేసే పనిలో దిగింది. ఏఐ సాంకేతిక పరిజ్ఞానంలో మన దేశం 25 దేశాల కన్నా తక్కువ స్థాయిలో ఉన్నదని %ూజుఔ% సర్వే తెలియజేసింది. 14% భారతీయులకు మాత్రమే ఈ పరిజ్ఞానం గురించి ఇంతో అంతో తెలుసు. ముఖ్యంగా 18-34 వయసు మధ్య ఉన్న వారిలో 19 శాతం మందికి మాత్రమే మన దేశంలో ఏఐ గురించి తెలుసు. ఏఐ పరిజ్ఞానం లేని మనదేశంలో ప్రస్తుతం ఏఐ ప్రవేశపెట్టడం ద్వారా నిరుద్యోగం ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది మన పాలకులు ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ యుగం కోసం పరుగులు తీయాలని తాపత్రయపడుతున్నారు.

# భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ని దర్శించుకున్న అసిస్టెంట్ కమిషనర్ కె నాగరాజు దంపతులు



**అక్షర విజేత :** మెంటాడ: **అక్షర విజేత :** ఉత్తరాంధ్రలో ఉన్న పురాతన ఆలయాల్లో ఒకటైన శ్రీ శ్రీ భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామి ఆలయాన్ని బోండా కుటుంబ సభ్యులు విజయనగరం అసిస్టెంట్ కమిషనర్ కే నాగరాజు దంపతులు కార్తీక మాసంలో ఆఖరి సోమవారం భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో స్వయంభుగా వెలసిన లింగ స్వరూపానికి భక్తిశ్రద్ధలతో పంచామృతాలతో పూజలు నిర్వహించి కైలాసనాదిని కరుణాకటాక్షాన్ని పొందారు. కార్తీక మాసంలో ప్రతి ఏటా కీర్తిశేషులు అయిన పెద్ద వెంకన్న సావిత్రి దంపతులు జ్ఞాపకార్థం పొంగలి పులిహొూర, తదితర అన్న ప్రసాదాలు బొండా కుటుంబ సభ్యుల సహకారంతో వితరణ జరుగుతుందని అలాగే విప్పలవలస గ్రామంలో ఉన్న శిరిడి సాయి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని కుటుంబ సభ్యులైన కాశీ విశ్వనాథ్ అన్నారు. విజయనగరం అసిస్టెంట్ కమిషనర్ కే నాగరాజు దంపతులతో పాటు రమేష్, హైమావతి, కాశీనాథ్, సాహితీ, అలేఖ్య, రామ్మోహన్ రావు, జ్యోతిశ్రీ ,శంకర్రావు, వెంకటలక్ష్మి పాల్గొన్నారు. బోండా కుటుంబ సభ్యులు యాట కార్తిక మాసంలో అన్న ప్రసాదాలు వస్త్ర దానం ఆలయ అభివృద్ధికి వారి సహాయ సహకారాలు ఎప్పటికప్పుడు అందిస్తూ ఉంటారని ఆలయ కమిటీ చైర్మన్ జోగినాయుడు అన్నారు.



# ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన దిగ్విజయం..



పల్నాడు జిల్లా చిలకలూరిపేట **అక్షర విజేత** :చిలకలూరిపేట : అనుబంధ సంస్థ అయిన చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ నిర్వహించిన కార్తీక వన సమారాధన కార్యక్రమం అద్భుత విజయవంతంగా ముగిసింది.పవిత్ర కార్తీక మాస సందర్భంగా జర్నలిస్టులంతా ఏకమై,సాంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ద్వారా వారి మధ్య సోదర భావాన్ని, ఐక్యతను చాటుకున్నారు.

విజయానికి కారణమైన సామూహిక కృషి..

ప్రెస్ క్లబ్ కార్యవర్గం, సభ్యుల సమష్టి కృషి మరియు పట్టుదల ఈ కార్యక్రమాన్ని అత్యంత ఆహ్లాదకరంగా, దిగ్విజయంగా పూర్తి చేసేందుకు దోహదపడింది.ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు ఉమ్మడిగా తమ సంతోషాన్ని, ఆనందాన్ని పంచుకోవడం విశేషం.

అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ కృతజ్ఞతాభినందనలు...

ఈ కార్యక్రమానికి సంబంధించిన , ప్రస్తుతం చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న అడపా అశోక్ కుమార్ ఒక ప్రత్యేక ధన్యవాద ప్రకటన చేశారు.ఈ బృహత్కార్యం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ముందుండి నడిపించిన పెద్దలకు...

కార్యక్రమం ప్రణాళిక మరియు నిర్వహణలో మార్గనిర్దేశం చేసి, ముందుండి నడిపించిన గౌరవనీయ పెద్దలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

వెనుకండి ప్రోత్సహించిన క్లబ్ సభ్యులకు..:

క్లబ్ కార్యక్రమానికి అండగా నిలబడి, పూర్తి ప్రోత్సాహాన్ని అందించిన ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కలిసి పని చేసిన మిత్రులకు... వన సమారాధనలో భుజం భుజం కలిపి, క్రియాశీలకంగా పాల్గొని పనిచేసిన మిత్రులందరి సహకారాన్ని కొనియాడారు. సంతోషాన్ని పంచుకున్న ప్రతి ఒక్కరిక.

ఈ పండుగ వాతావరణంలో తమ ఆనందాన్ని, సంతోషాన్ని పంచుకున్న కారణంగా, కార్యక్రమానికి మరింత శోభ వచ్చిందని అశోక్ కుమార్ పేర్కొన్నారు.

# రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వీరవల్లి వంశీ ప్రమాణ స్వీకారం

### శుభాకాంక్షలు తెలిపిన జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ





చిలకలూరిపేట **అక్షర విజేత :** ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఆర్డీసీ) డైరెక్టర్ గా వీరవల్లి వంశీ ఇటీవల ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా, చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన సమన్వయకర్త తోట రాజ రమేష్, జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ మర్యాదపూర్వకంగా వీరవల్లి వంశీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు జన సైనికులు మరియు నాయకులు కూడా పాల్గొన్నారు. వీరంతా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన వీరవల్లి వంశీకి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియజేశారు.వీరవల్లి వంశీని ఏపీఆర్డీసీ డైరెక్టర్గా నియమించడం పట్ల జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# సైకిల్పై వెళ్తున్న వ్యక్తి ప్రమాదంలో తీవ్ర గాయాలు



చిలకలూరిపేట **అక్షర విజేత :** చిలకలూరిపేట పట్టణంలో సోమవారం ఉదయం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. స్థానిక చిన్న రథం సెంటరు వద్ద సైకిల్పై వెళ్తున్న సుమారు 50-60 ఏళ్ల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడ్డ వ్యక్తిని చికిత్స నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,పరిస్థితి విషమంప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ వ్యక్తి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలియజేశారు. ప్రమాదానికి గురైన వ్యక్తి పేరు, వివరాలు ఇంకా తెలియరాలేదు.ప్రమాదానికి గురైన ఈ వ్యక్తి గురించి ఏమైనా సమాచారం తెలిసిన వారు వెంటనే చిలకలూరిపేట పట్టణ పోలీసు స్టేషన్లో గానీ లేదా చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గానీ సంప్రదించవలసిందిగా పోలీసులు కోరుతున్నారు.

# కోట ముసలయ్య ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



.పసుమర్రు అక్షర విజేత :చిలకలూరిపేట పట్టణంలోని, కొమ్మినేని వీర శంకరరావు హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న రూరల్ మండలం, పసుమర్రు గ్రామ మాజీ సర్పంచ్ కోట కిషోర్ తండ్రి కోట ముసలయ్య ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు .లి

ఈ కార్యక్రమంలో షేక్ కరీముల్లా , షేక్ రఫ్ఫాని నెల్లూరి సదాశివరావు , మద్దుమాలా రవి , గట్టినేని రమేష్ , కొడవలి శ్రీనివాసరావు , జాలాది సుబ్బారావు గద్దె పున్నయ్య చౌదరి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు...

# కార్యకర్తల్ని కన్న బిడ్డలకంటే మిన్నగా అభిమానించి, ఆదరించేది 'తెలుగుదేశం' ఒక్కటే ప్రత్తిపాటి

### యువనేత లోకేశ్ నాయకత్వం పార్టీ సైనికుల్లో చెరిగిపోని నమ్మకం, భద్రత, ప్రోత్సాహాన్ని నింపాయి.

### చంద్రబాబు నాయకత్వబలం పార్టీని దేశ రాజకీయాల్లో ఉన్నతస్థానంలో నిలిపింది.

### రోడ్డు ప్రమాదాల్లో మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబసభ్యులకు చంద్రన్నబీమా ఆర్థికసాయం చెక్కులు అందించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.






చిలకలూరిపేట **అక్షర విజేత** :కార్యకర్తల పార్టీగా పేరున్న తెలుగుదేశం పార్టీ ఎన్నో రాజకీయ విపత్తుల్ని తట్టుకొని నిలిచిందని, స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన ముహూర్తబలం.. చంద్రబాబు నాయకత్వబలం దేశ రాజకీయరంగంలో టీడీపీని ఉన్నతస్థానంలో నిలిపాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబాల ఇళ్లకు వెళ్లి, పార్టీ నుంచి మంజూరైన రూ.5లక్షల చంద్రన్నబీమా నగదు చెక్కుల్ని మృతులు భార్యాపిల్లలకు అందించారు. తొలుత పట్టణంలోని సుబ్బయ్య తోట వాస్తవ్యులు, ఇటీవల మరణించిన మద్ది శివశంకర్ గుప్తా ఇంటికివెళ్లిన ప్రత్తిపాటి, కుటుంబసభ్యుల్ని పరామర్శించి, శివశంకర్ సతీమణి శ్రీమతి కన్యాకుమారికి రూ.5లక్షల బీమా సొమ్ము చెక్కును అందించారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో యడ్లపాడు మండలం కారుచోల గ్రామానికి చెందిన నల్లజాల రామకోటేశ్వరరావు సతీమణి శ్రీమతి శ్రీలక్ష్మికి చంద్రన్న బీమా సొమ్ము చెక్కును అందించిన ప్రత్తిపాటి. కుటుంబానికి అండగా ఉంటామని ఆమెకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నేతలు, కార్యకర్తల్ని ఉద్దేశించి మాట్లాడారు.

టీడీపీ సభ్యత్వం .. కష్టసుఖాల్లో తోడుగా నిలిచే ఆపన్నహస్తం.

టీడీపీ సభ్యత్వం అంటే కేవలం గుర్తింపు కాదని, పార్టీని నమ్ముకున్న కుటుంబాలకు కష్టసుఖాల్లో తోడుగా నిలిచే ఆపన్నహస్తమని ప్రత్తిపాటి చెప్పారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను ఆదుకోవడం, అండగా నిలవడంలో టీడీపీ నాయకత్వాన్ని మించిన నాయకత్వం మరోటి లేదన్నారు. కార్యకర్తల్ని కన్నబిడ్డల కంటే మిన్నగా ఆదరించి, అభిమానించే అధినాయకత్వం టీడీపీకి ఉండటం అందరం గర్వించాల్సిన అంశమన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ అటుపార్టీలో, ఇటు ప్రభుత్వంలో వినూత్న కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఆయన నాయకత్వం పార్టీ కేడర్ లో ఒక భద్రత, భరోసాతో పాటు... చెరిగిపోని నమ్మకాన్ని, ప్రోత్సాహాన్ని అందించిందన్నారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, తుపాకుల అప్పారావు, షేక్ జమాల్ భాషా, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులున్నారు.

# పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి కి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పలు ప్రజా సమస్యలపై పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందజేశారు



ఏలూరు:- **అక్షర విజేత** :జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి కి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పలు ప్రజా సమస్యలపై పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందజేశారు.వాటిలో ప్రధానంగా దెందులూరు మండలంలోని సీతంపేట గ్రామం వద్ద జాతీయ రహదారి నిర్మాణం గతంలో ప్రజల రవాణా సౌకర్యాలకు విరుద్ధంగా ప్రమాదకరంగా రూపొందించడం వల్ల ఇప్పటివరకు దాదాపు 100కు పైగా ప్రమాదాలకు ఘటనలు జరిగాయని వాటిపై ఎఫ్ఐఆర్లు కూడా నమోదు అయ్యాయని తెలిపారు. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 25 మంది అమాయక ప్రజలు తమ ప్రాణాలు కోల్పోయారని, అయితే ఈ సమస్యను పరిష్కరించేలా తగిన చర్యలు చేపట్టాలని ఇప్పటికే ఎన్నోసార్లు నేషనల్ హైవే అథారిటీస్ అధికారులకు సూచించడం జరిగిందని, ఎన్నో మార్లు మంత్రులు ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశాల్లో సైతం నేషనల్ హైవే అధికారులకు సూచించిన కూడా తగిన చర్యలు చేపట్టకుండా ప్రజల ప్రాణాల పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత నేషనల్ హైవే అధికారులపై చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు కాపాడేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు. వట్లూరు వద్ద రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయాలని, అప్పనవీడు, హనుమాన్ జంక్షన్ రహదారులపై అవసరమైనచోటల భద్రతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. దెందులూరు నియోజకవర్గంలో నాడు-నేడు పనుల పేరుతో పాఠశాలల్లో జరిగిన అవినీతిపై చర్యలు చేపట్టాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

# అర్జీలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి శాశ్వత పరిష్కారం చూపాలి

### క్షేత్రస్థాయిలోకి అధికార్లు వెళ్ళి అర్జీలు పరిష్కరించి అర్జీదారులకు భరోసానివ్వాలి

### పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలు 314

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



ఏలూరు:-అక్షరవిజేత.,జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, డిప్యూటీ కలెక్టరు యల్. దేవకిదేవి, డిఆర్డీఏ పిడి ఆర్.విజయరాజు లు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులు పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టి, అర్జీలు పరిష్కారంలో పోటీతత్వం ఉండాలని అన్నారు. పిజిఆర్ఎస్ లో ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శాఖలు వారీగా వచ్చిన అర్జీలను జాగ్రత్తగా పరిశీలించి నిర్ణీత సమయంలోనే తక్షణ పరిష్కారం చెయ్యాలని అన్నారు. అర్జీలు పరిష్కారంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్జీలు రీ-ఓపెన్కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ప్రజా ఫిర్యాదులు పరిష్కారంలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు హెచ్చరించారు.ఈ రోజు పిజిఆర్ యస్ లో వచ్చిన అర్జీలలో కొన్ని .కొయ్యలగూడెం మండలం పరింపూడికి చెందిన కుర్రు సత్యనారాయణ గ్రామ పంచాయతీ రహదారిని ఆక్రమించి సెప్టిక్ ట్యాంకు నిర్మాణం చేశారని, విచారణ చేసి తొలగించాలని అర్జీని సమర్పించారు, దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన వడ్లపట్ల మాణిక్యం నా కుమార్తె పొలాలు, బంగారం, సొమ్ము బలవంతంగా తీసుకుందని, నా పోషణ చూచుట లేదని నాకు తిరిగి ఆస్తిని ఇప్పించాలని కోరారు, ద్వారకాతిరుమల మండలం ద్వారకాతిరుమలకు చెందిన ఉప్పలపాటి సుబ్బారావు పంటబోదే ఆక్రమించు కున్నారని, సాగునీరు రాకుండా అడ్డుకట్ట వేశారని పరిష్కారం చూపాలని అర్జీని సమర్పించారు, ఉంగుటూరు మండలం కైకరం గ్రామనివాసి కాలి రాజేంద్రప్రసాదు నా పంటభూమికి పట్టాదారు పాసుబుక్కు ఇప్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సూపర్డెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామాపురం బీచ్లో ఆత్మీయ సమ్మేళనం

### ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు..



చిలకలూరిపేట అక్షర విజేత జాతీయ పత్రిక దినోత్సవం,మరియు కార్తీక వన సమారాధననీ పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అనుబంధ సంస్థ అయిన ప్రెస్ క్లబ్, చిలకలూరిపేట యూనియన్ కుటుంబ సభ్యులు,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో కలసి చీరాల రామాపురం బీచ్లో ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా సోదరుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. నిత్యం వార్తల వేటలో, ప్రజల సమస్యల పరిష్కారంలో నిమగ్నమై ఉండే జర్నలిస్టులు, ఈ ఆత్మీయ సమ్మేళనం సద్వినియోగం చేసుకుంటూ కుటుంబ సభ్యుల మాదిరిగా ఉల్లాసంగా గడపడానికి ఈ సమ్మేళనం వేదికగా నిలిచింది.ఈ సందర్భంగా, కార్యక్రమానికి హాజరైన పాత్రికేయులంతా మొదటగా ఉల్లాసంగా సముద్ర స్నానం చేశారు. సముద్రపు ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరుతూ, కొద్దిసేపు తమ వృత్తిపరమైన, వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ కాలక్షేపం కబుర్లు చెప్పుకున్నారు. అనంతరం, అందరూ కలిసి ఒకే చోట కూర్చుని రుచికరమైన భోజనాలు చేశారు. పత్రికా రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, క్షేత్ర స్థాయిలో అనుభవాలు, అలాగే జర్నలిస్టుల సంక్షేమం వంటి అంశాలపై ఈ సందర్భంగా చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఆత్మీయ సమ్మేళనం పత్రికా సోదరుల మధ్య మరింత బంధాన్ని, సహకారాన్ని పెంచేందుకు దోహదపడిందనీ చెప్పవచ్చు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రటరీ షేక్ ధరియావలి, ఏపీయూడబ్ల్యూజే మాజీ కౌన్సిల్ మెంబర్ షేక్ మస్తాన్ వలి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వార్త ప్రసాద్,ఆలపాటి ఆంజనేయాలు,తోట మల్లిఖార్జున రావు,సత్యం ,సయ్యద్ సిద్ధిక్, గూడూరి సుబ్బు,దీవి దాసు మేడూరి ఆంజనేయాలు,వై శ్రీధర్.సి సి. సుభాని. కోచర్ల చందు, రావిపాటి రాజా. కే.రమేష్.ఎన్ .శ్రీకాంత్ .కొనికి సాంబశివరావు.మనోహర్. సుందర్ బాబు, ప్రసాదు, యాసం రవి, తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు, పవన్ కల్యాణ్ కృష్ణార్జునుల్లా రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారు : ప్రత్తిపాటి

### మంత్రి లోకేశ్ సుపరిపాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు

### కాపు, బలిజ, తూర్పుకాపు, వర్గీయుల ఆత్మీయ సమావేశం, వనభోజనాల కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.



చిలకలూరిపేట అక్షర విజేత విశిష్టమైన, పరమ పవిత్రమైన కార్తీక మాసంలో అందరూ ఒకచోట చేరి ఆత్మీయంగా, కలిసి మెలిసి ఉండటమనేది వనభోజనాల్లోనే సాధ్యమవుతుందని, కూటమిప్రభుత్వ ఏడాదిన్నర పాలన రాష్ట్ర భవిష్యత్ కు గట్టి పునాది వేసిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని పురుషోత్తమపట్నంలో ఏర్పాటు చేసిన కాపు, బలిజ, తూర్పుకాపు వర్గీయుల ఆత్మీయ సమావేశం.. వనభోజనాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రత్తిపాటి.. తొలుత ప్రాంగణంలో ప్రతిష్ఠించిన శివలింగానికి పూజలు నిర్వహించి, దీపారాధన చేసిన అనంతరం కాపు సోదరుల్ని ఉద్దేశించి మాట్లాడారు.చంద్రబాబు, పవన్ కల్యాణ్ కృష్ణార్జునుల్లా రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారుకల్మషం లేని స్వచ్ఛమైన మనసున్న కాపు సోదరులు అంతా ఈ పర్వదినాన ఒకచోట చేరి సంతోషంగా వనభోజనాల్లో పాల్గొనడం చూస్తుంటే ఎంతో సంతోషం కలుగుతోందని ప్రత్తిపాటి చెప్పారు.




ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృష్ణార్జునుల్లా రాష్ట్ర ప్రగతిరథాన్ని పరుగులు పెట్టిస్తుంటే, మంత్రి లోకేశ్ వినూత్న ఆలోచనలతో కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో తనదైన ముద్ర వేస్తున్నాడన్నా రు. వారి ముగ్గురి ఆలోచనలు, ఆశయాలు ఎప్పుడూ రాష్ట్ర ప్రగతి, ప్రజల యోగ క్షేమాలు, సంతోషమే లక్ష్యంగా ఉంటాయన్నారు. విశాఖ సీఐఐ సమ్మిట్ విజయవంతం రాష్ట్రాన్ని పారిశ్రామికంగానే కాకుండా ఆర్థికంగా, సామాజికంగాను అభివృద్ధి చేస్తుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. వనభోజనాల కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, షేక్ జమాల్ భాషా, షేక్ అబ్దుల్ కుమీర్, బత్తినేని శ్రీనివాసరావు, అచ్చుకోల భాస్కర్ రావు, దేవిశెట్టి అయ్యప్ప, తోట బ్రహ్మస్వాములు, తోట సత్యం, తోట శ్రీనివాసరావు, తెల్లప్రోలు రామ్మూర్తి, బైరా శ్రీనివాసరావు, నాగబాబు, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నంది అవార్డు అందుకున్న డాక్టర్ మల్లాది ప్రసాదరావు.



రెడ్డిగూడెం **అక్షర విజేత** :ఉమ్మడి వరంగల్ జిల్లా హనుమకొండ లో రక్ష సోషల్ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నవంబర్ 16న హొటల్ విరాహి లో సామాజిక, స్వచ్ఛంద రంగాల్లో సమాజ సేవకు అంకితమై పనిచేస్తున్న వారిని ప్రోత్సహిస్తూ సంస్థ అధ్యక్షురాలు బోయిని స్వరూప ఆధ్వర్యంలో నంది అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ డాక్టర్ మల్లాది ప్రసాదరావు మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులుగా భారత్ స్వచ్ఛంద స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక జాతీయ కార్యదర్శిగా జర్నలిస్టు నాయకులుగా గ్రామీణ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సమాజ సేవకుఅంకితమై ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ మల్లాది ప్రసాదరావు సేవలను గుర్తించి నంది అవార్డు పురస్కారం 2025 (సేవరంగం) జాతీయ స్వచ్ఛంద సేవకులు మరియు అతిరథ మహారథుల చేతుల మీదుగా చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా నంది అవార్డు పురస్కార అవార్డు అందుకున్న డాక్టర్ మల్లాది ప్రసాదరావు మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, జర్నలిస్టుగా, మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులుగా నేను చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను గుర్తించి నంది అవార్డు పురస్కారం అందించిన రక్ష సోషల్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బోయిని స్వరూప మరియు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. నంది అవార్డు పురస్కార్ అందుకున్న మల్లాది ప్రసాదరావును జర్నలిస్ట్ సంఘాలు, పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గ్రామ ప్రజలు, పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతూ హర్ష వ్యక్తం చేశారు.

# నూతన వధూవరులు ఫాతిమా - మస్తాన్ వలి ను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట. **అక్షర విజేత** :చిలకలూరిపేట మండలం పోతవరం గ్రామ వాస్తవ్యులు జనాబ్ షేక్ మొహమ్మద్ సాహెబ్ కుమార్తె వివాహం వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై నూతన వధూవరులు ఫాతిమా - మస్తాన్ వలి ను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఈ వేడుకలో వారివెంట లిచిలకలూరిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా మాలెంపాటి రామారావు లి తదితరులున్నారు

# డిల్లెం,బల్లెం వాయిద్యాలతో కలెక్టరేట్ ముట్టడి కి బయలేల్లిన మాదాసి, మాదారి కుర్వ లు...



కొల్లాపూర్, : ఎస్సీ ఉప కులాలలో ఒకరమైన తమ కు అధికారులు మాదాసి కురువ ,మాదారి కురువ లకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వక పోవడాన్ని నిరసిస్తూ కొల్లాపూర్ నియోజక వర్గం లోని మాదాసి, మాదారి కుర్వ లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కి సోమవారం రోజు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం నుండి బయలుదేరి వెళ్లారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గం లోని వివిధ గ్రామాల నుండి మదాసి, మాదారి కుర్వలు తమ సామాజిక సంప్రదాయాల డిల్లెం, బల్లెం వాయిద్యాలతో సోమవారం ఉదయం కొల్లాపూర్ పట్టణం లోని ఆర్డీఓ కార్యాలయ ఆవరణ కు చేరు కొన్నారు. ఎస్సీ ఉప కులాలలో ఉన్న మదాసి, మాదారి కుర్వ లకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వ కుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. మాదాసి,మాదారి కుర్వ లకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాలని డిమాండ్ తో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ను ముట్టడి చేస్తూ కలెక్టర్ కు వినతి పత్రం ను అంద జేయుటకు బయలు దేరు తున్నాం అని మాదాసి, మాదారి సంఘు రాష్ట్ర కార్యదర్శి బెమిని ధర్మయ్య, కొల్లాపూర్ తాలూకా గౌరవ అధ్యక్షులు ఈదన్న, కొల్లాపూర్ సంఘు అధ్యక్షులు గోపాల శేషయ్య, మల్లయ్య, రాముడు,పర్వతాలు లు తెలియజేశారు.

# సినీ హీరోలను సేద తీర్చుతున్న
## మై హోమ్ అధినేత నివాసం..



కొల్లాపూర్, : కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ( మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం) లోని కుడి కిళ్ళ గ్రామం లో ప్రముఖ పారిశ్రామికవేత్త మై హోమ్ సంస్థల అధినేత జూపల్లి రామేశ్వర రావు నిర్మించుకున్న విడిది గృహాలు సినీ ప్రముఖులను, సెలబ్రిటీలను ప్రముఖులను సేద తీర్చుతున్నది. ప్రముఖ పారిశ్రామికవేత్త మై హోమ్ సంస్థల అధినేత జూపల్లి రామేశ్వరం తన స్వగ్రామం కుడి కిళ్ల గ్రామం లో నభూతో నౌ భవిష్యత్ అన్న రీతిలో ఆధునిక హంగులు ఆర్భాటాలతో సుందరమైన భవన నిర్మాణాలను శత్రు దుర్భేద్యము గా నిర్మించు కొన్నారు. సామాన్యులకు ప్రవేశం లేని ఇట్టి భవన నిర్మాణం లోకి మాత్రం భవన నిర్వాహకులు సెలబ్రిటీలకు సినీ హీరోలకు, ప్రముఖులకు మాత్రమే ప్రవేశాలు కల్పిస్తూ వారు అక్కడ సేద తీరేందుకు అవకాశాలు కల్పిస్తున్నారు. ఇటీవల కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము నకు వచ్చిన తెలుగు సినీ పరిశ్రమ హీరో విజయ్ దేవరకొండ, అలాగే ఇటీవల రహస్యం గా కొల్లాపూర్ మండలం లోని పర్యాటక ఆధ్యాత్మిక క్షేత్రమైన సోమశిల గ్రామం లో కృష్ణానది తీరం లో పర్యటిస్తూ కృష్ణానది నీటి పై సోమశిల నుండి శ్రీశైల పుణ్యక్షేత్రం నకు కృష్ణానది నీటిపై ప్రయాణించే పర్యాటక శాఖ వారి క్రూసింగ్ బోట్ లోకి ఎక్కి కృష్ణా నది నీటిలో ప్రయాణం చేస్తూ కృష్ణా నది తీరం లోని ఆహ్లాద సుందర ప్రదేశాలను సందర్శించుకున్న తెలుగు సినీ హీరో అల్లు అర్జున్ తన తిరుగు ప్రయాణం లో ఆ తర్వాత కుడికిళ్ల గ్రామం లోని ప్రముఖ పారిశ్రామికవేత్త మై హోమ్ అధినేత జూపల్లి రామేశ్వరావు విడిది గృహం లో తన అనుచరులతో కుటుంబ సభ్యులతో రాత్రులు సేదతీరి హైదరాబాదు కు తిరిగి వెళ్లడం జరిగినది. కాగా నీటి కి నాచు చేటు, ఊరి వారికి ఊరిలో ఉండే వారు చేటు అన్నట్లు కొల్లాపూర్ ప్రాంత వాసులకు, తన స్వగ్రామం కుడికిళ్ల గ్రామస్తులకు తాను అత్యంత ఖరీదు గా విలాస వంతము గా కుడి కిల్ల గ్రామం లో ఆ బడా పారిశ్రామికవేత్త నిర్మించుకున్న విడిది గృహం లోకి సామాన్యులకు ఎవరికి కూడా ప్రవేశ అనుమతులు ఇవ్వకుండా ఓన్లీ సినీ హీరోలకు ప్రముఖులకు సెలబ్రిటీలకు మాత్రమే ప్రవేశ అనుమతులు ఇస్తుదము పట్ల కొల్లాపూర్ ప్రాంతవాసులు కుడికిల గ్రామవాసులు ఆ భవనాల లోకి ప్రవేశించి సందర్శించుకోలేక తమ తీవ్ర అసంతృప్తులను వ్యక్తం చేస్తున్నారు.

# వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను మరమ్మత్తులు చేయాలి మీ మిద్దెల మల్లారెడ్డి

శేరిలింగంపల్లి : మా టిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో పాదాచారులకు చాలా ఇబ్బందిగా ఉందని తలచి గౌరవ మునిసిపల్ శాఖ మంత్రి గారు హఫీస్ పెట్ డివిజన్ పరిధిలో మూడు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను కట్టించడం జరిగింది ఇట్టి బ్రిడ్జిలను కనీసం మెయింటెన్ చేయలేని ప్రస్తుత ప్రభుత్వం జిహెచ్ఎంసి అధికారులు ఆల్విన్ చౌరస్తాలో ఒకటి దీప్తి శ్రీనగర్ ఎదురుగా ఒకటి మై హోమ్స్ ఎదురుగా ఒకటి ఇలా మూడు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను మా ప్రభుత్వంలో కట్టియడం జరిగింది . ఇట్టి బ్రిడ్జిల వద్ద అసాంఘిక కార్యక్రమాలు రాత్రి అయితే చాలు జరుగుతా ఉన్నవి మరి మహిళలు ముసలివారు పిల్లలు ఇట్టి బ్రిడ్జి ఎక్కి రోడ్డు దాటలేని పరిస్థితిలో రోడ్డు క్రాస్ చేస్తుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఎంతైనా ఉంది కాబట్టి వెంటనే ఇట్టి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను మరమ్మత్తులు చేసి లిఫ్టులను బాగు చేసి ఒక్కొక్క బ్రిడ్జి వద్ద ఒక్కొక్క వాచ్మేన్ పెట్టగలరని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే మీ మిద్దెల మల్లారెడ్డి కోరుచున్నాడు గతంలో ఇట్టి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేసే సమయంలో ఉన్నటువంటి సంబంధిత అధికారులు నాసిరకం లిఫ్టులను పెట్టడం జరిగింది కాబట్టి వారి పైన కూడా చర్య తీసుకుని లిఫ్టులను బాగు చేయించి ప్రజలకు అందుబాటులో ఉంచగలరని కోరుచున్నాను

# అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులు పంపిణీ..... ప్రభుత్వ విప్ దివ్య.



కోటనందూరు **(అక్షర విజేత):** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం పేదలను ఆపత్కాలంలో ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ముందువరసలో ఉంటుందని ప్రభుత్వ విఫ్ తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు.క్యాంప్ కార్యాలయంలో సీనియర్ నేతలు యనమల రాజేష్ చింతంనీడి అబ్బాయి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన ఆరు లక్షల 99వేల 244 రూపాయల చెక్కులను సూరపురాజుపేట,గండి నందివంపు తుని టౌన్ లకు చెందిన నలుగురు బాధిత కుటుంబాలకు ఆమె అందచేసారు.ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ అందరి సంక్షేమానికి ప్రభుత్వం కట్టబడి పని చేస్తుందన్నారు ఈకార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు
# భారీగా అన్న సమారాధనలు.....



కోట నందూరు **(అక్షర విజేత):** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలంలో అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భక్తులు తెల్లవారుజాము నుండే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. శివాలయాల్లో కార్తీక దీపాలు కూడా వెలిగించారు. బొద్దవరం గ్రామంలో ఉన్న శ్రీ గౌరీ కాశీ జ్ఞానేశ్వర ఆలయమునకు ఒక ప్రసిద్ధి ఉన్నది. తాండవ నది ఒడ్డున ఉండటం వలన, భక్తులకు నదిలో స్నానాలు చేయుటకు, నదిలో దీపాలు వదులుటకు అనుకూలంగా ఉన్నది మరియు ఈ ఆలయంలో శివలింగానికి స్వయంగా అభిషేకం చేసుకొనుటకు, నవగ్రహాలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ ఆలయంతో పాటు అనేక ఉపాలయాలు ఉండటం వలన ఈ ప్రాంతమంతా ఒక ఆధ్యాత్మిక చింతనతో ఒక మహా క్షేత్రంగా విరాజిల్లుతున్నది. ఈ ఆలయానికి కార్తీక మాసంలో చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిమంది భక్తులు వచ్చి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారు. శ్రీ గౌరీ కాశీ జ్ఞానేశ్వర్ స్వామిని పూజించడం వలన బొద్దవరం మరియు చుట్టుపక్కల గ్రామాలు సుభిక్షంగా ఉన్నాయని ఇక్కడికి విచ్చేసిన భక్తులు తెలియజేస్తుంటారు.చివరి సోమవారం కావడంతో ఈరోజు బొద్దవరం వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు వెలమ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహించగా వేలాది మంది భక్తులు వచ్చి పూజలు చేసుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద నిర్వాహకులు మాట్లాడుతూ మా గ్రామంలో ఎంతో వైభవంగా గౌరీ కాశీ జ్ఞానేశ్వర ఆలయంలో



కార్తీక మాసంలో నాలుగు సోమవారాలు అన్న ప్రసాద వితరణ జరుగుతుందని, ఒక్కొక్క వారము ఒక్కొక్క సామాజిక వర్గం నిర్వహిస్తారని, ఈరోజు వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ వెలమ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ అన్నరం సమారాధన జరిగిందని ఈ సమారాథనలో సుమారు పదివేల మంది అన్న ప్రసాదం స్వీకరించారని ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని తెలియజేశారు.

# కొద్దిగా అలోచించి మాట్లాడండి ఎమ్మెల్యే

### మేడ్చల్ జాగృతి అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి



కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ పై ఫైర్ ఐన మేడ్చల్ జిల్లా జాగృతి అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి జాగృతి అధ్యక్షురాలు కవితక్క పై విమర్శలు చేసే ముందు ఆలోచించి మాట్లాడాలి ఎమ్మెల్యే వివేక్ కబ్జాలపై మాట్లాడితే మీరు ఎందుకు ఉళ్లికి పడుతున్నారు కవిత మాట్లాడిన దానిలో పోర్పాటువుంటే వేలెత్తి చూపించండి మేము ఒప్పుకుంటా ము బావ బామ్మర్దిల బంధం దేవుడితో పోల్చడం తప్ప చెప్పండి మీరు ప్రతిపక్షం హోదా లో ఉన్న మేము బాధ్యత మీ తరపున ప్రతిపక్షం హోదా తీసుకోని మాట్లాడితే మీరు తప్పపడుతున్నారు మాకు ఎం చేయాలో తెలుసు అని అన్నారు మంత్రులను దోచుకున్నరు కాబట్టే వారి నాన్నకు,అన్నకు జాగర్తలు చెప్పడం లో తప్పులేదు ఎన్నో కార్యక్రమాల్లో, తెలంగాణ ఉద్యమం లో కెసిఆర్, కే టీ ర్, హరీష్ రావు, తో పాటు ముఖ్య పాత్ర పోసించింది కవిత తెలంగాణ రాష్ట్రం లో ఎంతో మంది ఆడబిడ్డల అభిమానాన్ని సొంతం చేసుకుంది కాబట్టే ఇప్పుడు ఇంత ఆదరణ పొందగ లిగాము ఇప్పుడు బి ఆర్ స్ లో ఇమడలేక తన సొంత పార్టీ ఎన్నో ఏళ్లగా ఉన్న పార్టీ ఇప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్తూ ప్రజా బాట యాత్ర మొదలు పెట్టారు అన్ని జిల్లాలు తిరుగుతూ రైతు గోసలు వింటు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు కుతంత్రాలను బయట పెడుతూ మరో ఉద్యమం మొదలు పెట్టారు వచ్చే నెల డిసెంబర్ లో 22 తారీఖున మేడ్చల్ పర్యటన చేయనున్నారు అప్పుడు ఎవరి జాతకం బయట పెడతారో వేచి చూదాం అని మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమం లో తేజ జాగృతి తెలంగాణ జెనరల్ సెక్రటరీ, యూత్ వింగ్ కల్వకుంట్ల కోటేశ్వర్ రావు, స్టూటెంట్ వింగ్ : మ్.పృథ్వి తేజ జనరల్ సెక్రటరీ: నాచారం సన్నీ యాదవ్ జనరల్ సెక్రటరీ నాచారం సన్నీ యాదవ్ పాలుకొన్నారు.

## గుండ్ల పోచంపల్లి, శ్రీకృష్ణ గ్రౌండ్స్ లో విజయవంతంగా ముగిసిన 'ఎలిగెన్స్ కమ్యూనిటీ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 01



కుత్బుల్లాపూర్ : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గుండ్ల పోచంపల్లి శ్రీకృష్ణ గౌడ్స్ లో ఆదివారం జరిగిన 'ఎలిగెన్స్ కమ్యూనిటీ క్రికెట్ టోర్నమెంట్ %-% సీజన్ 1' ఘనంగా ముగిసింది. శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ క్రీడా పండుగలో మొత్తం ఆరు జట్లు పాల్గొని తమ నైపుణ్యంతో ప్రేక్షకులను అలరించాయి. ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న జట్లు:1.ది ఎలైట్స్ ఆఫ్ ఎలిగెన్స్, 2. మ్యాన్ వారియర్స్,3. ఎలిగెన్స్ వారియర్స్, 4. ఎలిగెన్స్ ఈగుల్స్,5. పవర్ స్ట్రైకర్స్, 6. ఫ్యూజన్ స్ట్రైకర్స్ ఉన్నాయి. ఈ సిరీస్ మొత్తం ఉత్కంఠభరిత ఆట తీరుతో సాగింది. ఇందులో పవర్ స్ట్రైకర్స్ జట్టు అద్భుతమైన ప్రతిభ ప్రదర్శనతో కప్‌ను కైవసం చేసుకుంది. ఈ జట్టులో ముఖ్యంగా ఆల్ రౌండర్ నరసింహ బౌలింగ్, బ్యాటింగ్ లో అద్భుతమైన ప్రదర్శనతో జట్టును విజయతీరాలకు చేర్చాడు. అదేవిధంగా బాలకృష్ణ నాయకత్వంలోని ఈ జట్టు ఫైనల్ మ్యాచ్‌లో దూకుడైన ఆటతీరుతో ప్రేక్షకుల మన్ననలు పొందింది. కష్టమైన పరిస్థితుల్లో దుర్గారావు అద్భుతమైన బ్యాటింగ్ చేసి ప్రేక్షకుల మనలను పొందాడు. అతను చేసిన పరుగులు జట్టుకు కీలకంగా మారాయి. ఇక ది ఎలైట్స్ ఆఫ్ ఎలిగెన్స్ జట్టు కూడా శ్రీకాంత్ పసుపులేటి నాయకత్వంలో శక్తివంతంగా పోరాడి రన్నరప్‌గా నిలిచింది. ప్రతి మ్యాచ్‌ను ఉత్కంఠభరితం చేసిన ఈ జట్టు ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఫైనల్ మ్యాచ్లో మొదటగా బ్యాటింగ్ చేసిన పవర్ స్ట్రైకర్స్ జట్టు నిర్ణీత 20 వార్లలో 7 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. టార్గెట్ చేదనలో ది ఎలైట్స్ ఆఫ్ ఎలిగెన్స్ జట్టు కేవలం 15.5 ఓవర్లలో 88 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి శ్రమించిన నిర్వాహకులకు, ముఖ్యంగా శ్రీనివాస్ యాదవ్‌కు, పాల్గొన్న జట్లు, అభిమానులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతలో ఏకతా భావాన్ని పెంపొందించడంతో పాటు ప్రతిభను వెలికితీసే వేదికగా నిలుస్తాయని నిర్వాహకులు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఈ క్రీడా మహోత్సవం క్రీడాభిమానులకు ఒక గుర్తుండిపోయే అనుభూతిని అందిస్తూ విజయవంతంగా ముగిసింది.

# పుల్లారెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం.

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న.



: మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్య నరసింహుల పేట. మండలం. పమటిమటిగూడెం గ్రామంలో.. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీఆధ్వర్యంలో ఈరోజు . పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. కామ్రేడ్ పుల్లా రెడ్డి 42వ వర్ధంతి సభ ఈనెల 19న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు. జరుగు సభ.పోస్టర్.ను ఆవిష్కరించారు. పార్టీ కార్యకర్తలు, రైతు-కార్మికులు, యువత పాల్గొని అమరుడికి నివాళ్లు.అర్పించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లిరన్న మాట్లాడుతూ భూమి కోసం , భుక్తి కోసం పీడిత ప్రజల, ముక్తి కోసం పుల్లా రెడ్డి ఉద్యమంలో జీవించి ఉన్నారు ప్రతిఘటన ఉద్యమాలతోపాటు అధ్యయనం-రచనలు అనే ద్వంద్వాయుధాన్ని సమర్థవంతంగా నడిపిన ఆయన సిద్ధాంత ప్రతిభ ఈ రోజున మనకు దిక్సూచి. అని అన్నారు. అంతేకాకుండా అసమానతలు, దోపిడి, పీడన ఉన్నంతకాలం ప్రతిఘటన.ఉంటుంది. ఇది ఒక వ్యక్తి లేదా సంస్థ కాదు %-% ఇది భూస్వామ్య-కార్పొరేట్-సామ్రాజ్యవాద దోపిడీ వ్యవస్థపై వర్గపోరాటఆచరణాత్మక రూపం. అని అన్నారు. దోపిడీ ఉన్నంత వరకు ప్రతిఘటన ఉద్భవిస్తుంది, బలపడుతుంది, భూకబ్జాలు . కార్పొరేట్ దాడి.ఉదాహరణ: అని ఇది కేవలం భూమి కాదు .ఆదివాసీ సంస్కృతి, జీవనోపాధి నిర్మూలన. పుల్లా రెడ్డి సిద్ధాంతం.భూమి లేని రైతు %-% జీవచ్ఛవం. ఆర్థిక అసమానత %-% ధనిక-పేద అంతరంఉదాహరణ: 2025లో భారతదేశంలో .ధనికులు 40సంపద .అదానీ సంపద 1 లక్ష కోట్లు పెరిగితే, 70 కోట్ల మంది రోజుకు .150 కంటే తక్కువతో జీవిస్తున్నారు.ఇది అర్ధ-సామంత వ్యవస్థ కాదు కార్పొరేట్ సామంతవాదం. నక్సలైజం ఈ తరానికి ప్రతిఘటన రూపం.కార్మిక హక్కుల రద్దుఉదాహరణ.లేబర్ కోడ్‌లతో 44 చట్టాలు రద్దుబీ 12 గంటల పని దినం, హైర్ ఫైర్ స్వేచ్ఛ. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణలో 20,000 మంది ఉద్యోగాలు ప్రమాదంలో. ఉన్నవి.పుల్లా రెడ్డి.కార్మికుడు యంత్రం కాదు వర్గ శత్రువురాజ్య అణచివేత చట్టాల దుర్వినియోగం బుద్ధిజీవులు 7 సంవత్సరాలుగా జైలు. ఎన్‌కౌంటర్లు: 2024లో తెలంగాణలో . బూటకపు ఎన్ కౌంటర్లు మావోయిస్టులను హత్య. ఇది ఫాసిస్ట్ ధోరణి ప్రతిఘటనను అణచివేత ద్వారా నక్సలైజాన్ని అంతం చేయడం అసాధ్యం. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 1946-51: 4,000 గ్రామాలు విముక్తి.నక్సల్బరీ 1967: రైతు తిరుగుబాటు న్యూడెమోక్రసీ.ప్రస్తుతం: రాజకీయ-సాంస్కృతిక ప్రతిఘటన.పుల్లా రెడ్డి: "సాయుధ పోరాటం ఒక దశ మాత్రమే విప్లవం ఒక ప్రక్రియఎరిన.పుస్తక ఆవిష్కరణ పూర్తి పుస్తకం:%-% పుల్లా రెడ్డి రచనలు భూసమస్య,.వర్గపోరాటం, సిద్ధాంతం.ఉద్యమ అనుభవాల తెలంగాణ పోరాటం నుంచి నేటి ప్రతిఘటనల వరకు ఉంటుంది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న. ఐ ఎఫ్ టీ.యు. డివిజన్ కార్యదర్శి ఎస్.కె.సాజన్ . లాగా మల్లయ్య ఎస్. అజ్మ. అస్లాం కొమ్ము స్వామి. బిక్షం రాజు రాములు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విషాదం తరచు గా ఊహించని విధం గా సంభవిస్తుంది....



:కొల్లాపూర్, : విషాదం ఊహించని విధముగా వ్యక్తుల జీవితాలలో సంభవిస్తూ కొందరిని కుటుంబ సభ్యులకు ఆత్మీయులకు దూరం చేస్తుంది అని శ్రీశైల నిర్వాసితులు తమ విషాద వదనాలతో మృతి చెందిన శ్రీశైలం నిర్వాసితుడు సింగోటం విష్ణు సాగర్ మృతికి తమ నివాళులు అర్పించారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము చిన్నంబావి మండలం గూడెం గ్రామానికి చెందిన సింగోటం విష్ణు సాగర్ ఆదివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకొని ఉమ్మడి జిల్లాల శ్రీశైలం నిర్వాసితులు కమిటీ సభ్యులు గూడెం గ్రామానికి వెళ్లి ఆయన భౌతిక దేహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీశైల నిర్వాసితులు మాట్లాడుతూ శ్రీశైలం నిర్వాసితుల ఉద్యోగము ల గురించి ఎప్పుడు వస్తాయని విష్ణు సాగర్ అడిగేవాడు అని ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. విష్ణు సాగర్ ఒక నిర్వాసితుడు దాదాపు 40 సంవత్సరాలుగా ఉద్యోగం కోసం ఎదురుచూస్తూ, తీవ్ర నిరాశతో గుండెపోటుకు గుర్రై అకాల మరణం చెందడం తో గ్రామం లో తీవ్ర విషాదాన్ని నెల కోల్పినది. నిర్వాసితుడు గోవిందు మాట్లాడుతూ "నిర్వాసితులు ఇలా ఒక్కొక్కరుగా ఉద్యోగాల కోసం ఎదురు చూసి ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పుడిప్పుడు వెలుగులోకి వస్తున్న చిన్న ఆశలూ సల్లగిల్లిపోతున్నాయి అని అన్నారు. గత కొన్నేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ ఉద్యోగాలు రాకపోవడం వల్ల చాలామంది మానసిక ఒత్తిడికి గుర్రై గుండెపోటుతో మరణిస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కొరకు ఎదురుచూస్తూ ఉద్యోగాలు రావని నిరాశాన్ని స్పృహలతో ఒత్తిడికి గుర్రై శ్రీశైల నిర్వాసితులు ఇలా ఒక్కొక్కరుగా చనిపోవడం కు ప్రభుత్వాలే కారణమని ఆయన విమర్శించారు. మేము పెద్దగా ఏమి కోరుకోవడం లేదు అని, మా హక్కుగా ఉన్న జీవో 98ని అమలు చేసి మాకు మా న్యాయం చేయాలని,. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తూ నిర్వాసితులు మరణాలు పొందడం చాలా బాధాకరం. ఇకనైనా ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి"అని విన్నవించారు. నిర్వాసితుల కుటుంబాల్లో అసహనం, ఆందోళన పెరుగుతున్న తరుణం లో జీవో 98ను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. "డాగోజీ రావు మాట్లాడుతూ,లి గూడెం గ్రామం లో నిర్వాసితుడు విష్ణు సాగర్ అకాల మరణం శ్రీశైలం నిర్వాసితుల్లో మరో విషాదం చోటుచేసుకుంది అని ఆయన తన సంతాపాన్ని తెలియజేశారు. శ్రీశైల నిర్వాసితులు ఉద్యోగాలు రాక ఇలా ఎంతమంది అకాల మరణం చెందితే ప్రభుత్వం నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తుంది?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "నిర్వాసితులు ఎక్కడో ఒక గ్రామంలో నెలకు ఒకరు లేక ఇద్దరు ఇలా మరణిస్తున్నారు. ఎవరి పరిస్థితి ఏంటి, ఎవరికి ఏమైంది ప్రభుత్వం గానీ అధికారులు గానీ పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.

### శ్రీశైలం నిర్వాసితుల సమస్యలను

మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి గార్ల దృష్టికి ఎన్నిసార్లో తీసుకెళ్లాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జటపోల్, కొల్లాపూర్, పబ్బేర్ ఎన్నికల ముందు బహిరంగ సభల్లో '98 జీవో ప్రకారం నిర్వాసితులకు న్యాయం చేస్తాం,

# అమూల్యమైన సేవలకు ఆపన్నహస్తం

### అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు కుటుంబాలకు అండగా నిలిచిన హెూంగార్డులను అభినందించిన పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ జెవి.సంతోష్



పల్నాడు జిల్లా **(అక్షర విజేత):** తోటి సహెూద్యోగుల కుటుంబాలకు సహాయం చేయడానికి మరణించిన హెూంగార్డు కి ఒక్కరోజు వేతనం అందించిన పల్నాడు జిల్లా హెూంగార్డు లను అభినందించిన అదనపు ఎస్పీ. వినుకొండ టౌన్ పీఎస్ నందు విధులు నిర్వర్తిస్తూ ది. జూ07..2025 వ తేదీన హెచ్ జి 539 వై .విజయ్ బాబు అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. అదే విధంగా బాపట్ల సబ్ జైలు నందు విధులు నిర్వర్తిస్తూ ది. జూన్14 .2025 వ తేదీన డబ్ల్యూ హెచ్ జి: 85 డి.పద్మ బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా మరణించడం జరిగింది. అందుకు గాను వై విజయ్ బాబు,డి.పద్మ కుటుంబానికి హెూంగార్డు లు అందరూ వారి ఒక రోజు వేతనం మొత్తం రూ. 5,00,000/- సాయం చేసారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో రూ. 5,00,000/- చెక్కును డి.పద్మ తల్లి అయిన నాగేంద్రమ్మ కి, వై.విజయ్ కుమార్ 5,00,000/- రూపాయల చెక్కును వారి భార్య అయిన రమాదేవి కి జిల్లా అదనపు ఎస్పీ చేతుల మీదుగా అందచేశారు. సాటి హెూంగార్డ్ లకు సాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన పల్నాడు జిల్లా హెూమ్ గార్డులను ఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తో పాటు హెూంగార్డ్ ఆర్.ఐ ఎస్ కృష్ణ పాల్గొన్నారు.

# ఎడ్లపాడులో ఘర్షణ..
### సంఘటనలపై రెండు కేసులు.. నమోదు.



ఎడ్లపాడు **(అక్షర విజేత):** ఎడ్లపాడుగ్రామంలో ఆదివారం సాయంత్రం జరిగిన ఘర్షణ నేపథ్యంలో రెండు వేర్వేరు కేసులు నమోదయ్యాయి.పోలీసుల సమాచారం ప్రకారం, నవంబర్ 16న సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో తుమ్మపూడి సంపత్‌కుమార్ తన బంధువు కొడిరెక్క జయరాజుతో కలిసి మోటార్‌సైకిల్‌పై ఎడ్లపాడు సెంటర్ వైపు వెళ్తుండగా, వెనుకనుంచి ఎవరో పిలిచినట్లుగా భావించి బ్రేక్ వేశాడు. ఆ సమయంలో వెనుక నుంచి ఎడ్లపాడు గ్రామానికి చెందిన బాషా మరియు మరో ఇద్దరు ప్రయాణిస్తున్న బైక్, వారి బైక్‌ను ఢీ కొట్టింది.దీంతో ఇరు పక్షాల మధ్య వాగ్వాదం నెలకొని, ఈ క్రమంలో వారిలో ఒకరు కడియంతో సంపత్ తలపై దెబ్బ కొట్టగా ఆయనకు రక్తగాయం అయింది. ఈ సంఘటనపై సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాషా మరియు ఇతర ఇద్దరిపై ఎస్సీ/ఎస్టిఅట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.తదుపరి, ఈ విషయమై మాట్లాడటానికి వచ్చిన ఒరుసు ఏడుకొండలపై, ఎడ్లపాడు గ్రామానికి చెందిన అనంతరాజు సహా కొంతమంది దాడి చేయడంతో మరో ఘటన చోటుచేసుకుంది. ఏడుకొండలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆ దాడి ఘటనపై కూడా కేసు నమోదు చేయడైనట్లు పోలీసులు వెల్లడించారు.పోలీసులు ఇరు సంఘటనలపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

## రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి

# దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు

### బాధిత కుటుంబలకు అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు



వరంగల్ జిల్లా : కొమిరే యాకయ్య వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చిలువేరు కొమురుమల్లమ్మ గారు మరియు పెందోట రామనాథం గారు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబనికి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను పంపిణి చేసి అనంతరం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బాధ రవి కాలుకు గాయమై చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని పరామర్శించి, మరియు అనారోగ్యం తో చికిత్స తీసుకున్న ఈర్ల తీర్మాల్ కూతురు ను పరామర్శించి, ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన...

**ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు**

పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,లి ఫౌండేషన్ ప్రతినిధులు లిగజావెల్లి ప్రసాద్, సంధి దేవేందర్ రెడ్డి, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు గుడెల్లి వెంకటయ్య, కోలా కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఐత జంపి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని సన్మానించిన తెలంగాణ రాష్ట్ర క్రీడలు పశుసంవర్ధక మాత్యులు వాకాటి శ్రీహరి గారు



వరంగల్ జిల్లా ప్రతినిధి : కొమిరే యాకయ్య తెలంగాణ బ్యాడ్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేసు కమిటి ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారిని హన్మకొండ లో సన్మానించిన తెలంగాణ రాష్ట్ర క్రీడలు, పశు సంవర్ధక, మత్స్య శాఖామాత్యులు వాకాటి శ్రీహరి ఈ సందర్భముగ మంత్రి గారు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో జిల్లాలో బ్యాడ్మెంటన్ షటిల్ క్రీడల అభివృద్ధికి తనదైన శైలితో పనిచేస్తూ యువ క్రీడా కారులను ప్రోత్సాహించడము , దేశంలో జరిగే జాతీయ షటిల్ పోటీ క్రీడల్లో స్వతహాగా తను పాల్గొనడం, ఇతర క్రీడాకారులను అధిక సంఖ్యలో వరంగల్ హన్మకొండ జిల్లాల నుండి తెలంగాణ రాష్ట్ర పక్షాణ పాల్గొనడము అభినందనీయమని వాకాటి శ్రీహరి తెలపారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల పైన ప్రత్యేక శ్రద్ధతో అధిక బడ్జెట్ కెటాయించి, మౌళిక వసతుల ఏర్పాటు చేయడం జరుగుతుందని, వివిద క్రీడల్లో రాణించిన క్రీడాకారులను తగిన గుర్తింపు ఇస్తూ ప్రభుత్వం ప్రోత్సహించడం జరిగితుందని తెలిపారు.

## మంచినీటి మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని

### యం సి పి ఐ (యు)నాయకుల వినతి



ఎంసీపీఐ(యు) మియాపూర్ డివిజన్ : కమిటీ ఆధ్వర్యంలో ముజఫర్ అహమ్మద్ నగర్,(ఎం ఎ నగర్ )లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని హాఫీజ్ పేట్ గల వాటర్ వర్క్స్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. యం సి పి ఐ (యు)నాయకులు మాట్లాడుతూ మియాపూర్ పరిధిలో గల ముజఫర్ అహ్మద్ నగర్ బస్తీలో వెనుక భాగం లో ఉన్న నాలుగు లైన్లు లో ఉన్న ప్రజలకు సరిగ్గా నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అలాగే ముజఫర్ అహ్మద్ నగర్ రోడ్ నెంబర్ -01 లో అండర్ డ్రైనేజ్ లైన్ పూర్తిగా పాడై అలాగే అంబేద్కర్ విగ్రహం ఉన్న రోడ్డులో అండర్ డ్రైనేజ్ లైన్ పూర్తిగా లీకై అయింది. తద్వారా రోడ్డుపైకి మురుగునీరు పొంగిపొర్లుతుంది తద్వారా దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అనారోగ్యాల పాలవుతున్నారు కావున వెనువెంటనే సమస్యను పరిష్కరించాలని వాటర్ వర్క్స్ జి ఎం హాఫీజ్పేట్ గారిని కలిసి సమస్యను వివరించడం జరిగింది. వారు స్పందిస్తూ నవంబర్ చివరి తారీకు లోగా తమ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో యం సిపిఐ(యు) సీనియర్ నాయకురాలు కుంభం సుకన్య మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, సహాయ కార్యదర్శి పల్లె మురళి డివిజన్ కమిటీ సభ్యులు శివాని,ఇందిరా బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నోవా మెడికల్ కాలేజీలో ఒరియెంటేషన్ కార్యక్రమం




అబ్దుల్లాపూర్ మెట్ : ప్రతినిధి యాకన్న రంగా రెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ మండలం జాఫర్ గూడ గ్రామంలోని నోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ లో నూతనంగా కళాశాల నందు చేరే విద్యార్థుల కోసం ఒరియెంటేషన్ కార్యక్రమాన్ని సోమవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శ్రీకాంత్ వేముల (న్యూరాలోజిస్ట్), నోవా గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ ఎమ్. విజయనిర్మల, ఎమ్ కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ బి. ఓదెల, హాజరయ్యారు సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ...... నోవా ఇన్నిట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్ నందు నూతనంగా కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు కాలేజ్ విధులు, అకాడెమిక్ చర్యలు, క్యాంపస్ నిబంధనలు వంటి అంశాలపై వివరించారు, కళాశాలల్లో చేరిన ప్రతి విద్యార్థి క్రమశిక్షణ తో ఉండి అధ్యాపకులు వివరించే అంశాలను శ్రద్ధతో విని ఉన్నంతమైన క్రమశిక్షణతో నుండి ఉత్తీర్ణతలకు సాధించాలని విద్యార్థులకు వివరించారు. నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కాలేజీ అలవాటు చేయడం 2025 -26 వ సంవత్సరంకి విద్యా సంస్థలలో చేరిన నూతన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అధ్యాపకుడిని చెప్పే పాఠాలతో పాటు జీవితం పాటలను కూడా నేర్చుకోవాలని అన్నారు. తల్లిదండ్రుల ఆశలను.. ఆశయాలను.. నెరవేర్చి దిశగా అడుగులు వేయాలని విద్యార్థులకు పలు సూచనలు చేసారు.

## ఇల్లెందులో ఏసీబీ ట్రాప్: డిప్యూటీ తహశీల్దార్ సహా ముగ్గురి అరెస్ట్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు : సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ యాకుబ్ పాషా ఏసీబీ వలకు చిక్కాడు.. గతంలో సీజ్ చేసిన రేషన్ షాపును తిరిగి ఓపెన్ చేసేందుకు రూ. 30 వేలు లంచంగా తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు. డీటీ యాకుబ్ పాషాతో పాటు మరో ఇద్దరిని కూడా అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు.

## చిమ్మ చీకటిలో కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్..



కొల్లాపూర్ : కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని ఆర్టీసీ బస్టాండ్ సోమవారం రోజు చిమ్మ చీకటిలో మగ్గిపోయినది. సోమవారం సాయంకాలం నుండి కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండులో విద్యుత్ సరఫరా లేక ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఇక్కట్లు పడుతూ చీకట్లోనే తాము ప్రయాణించాల్సిన బస్సుల కొరకు దోమలు ఈగలు కరుస్తున్నా అలాగే నిరీక్షణ చేయాల్సి వచ్చింది. అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం, ఆర్టీసీ డిపో ఉన్న కొల్లాపూర్ పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ లో సోమవారం సాయంకాలం నుండి రాత్రి అంతా విద్యుత్ సరఫరా లేకపోయినా ఆర్టీసీ అధికారులు పట్టించు కోక పోవడం తో కార్తీక సోమవారం సందర్భం గా కృష్ణా నది తీరం లోని సోమశిల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడానికి వచ్చిన వేలాది మంది భక్తులు బస్టాండులో చీకటిలో నిలిచి ఉండాల్సిన పరిస్థితి ప్రయాణికులకు ఎదురైనది.

# గొప్ప సాంస్కృతిని వదిలేసుకొని... పాడు సంస్కృతిని అనుచరిస్తున్నారు...



కొల్లాపూర్ : ఎంతో ఉన్నతమైన సంస్కృతి సంప్రదాయాలు గల భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచ దేశాలలోని వారందరూ అనుసరిస్తుంటే నేడు భారత దేశం లోని వారు శాస్త్ర విజ్ఞానాలలో ఆర్థికం గా ఎదుగుతూ పాడు సంస్కృతి గల పాశ్యాచత్య సాంప్రదాయాలను సంస్కృతులను ఫ్యాషన్ నాగరికత అనుకుంటూ ఆచరిస్తున్నారని ఇది చాలా దురదృష్టకరమని మహిళా డాక్టర్ కొండా శ్రీదేవి అన్నారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రం లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల నందు సోమవారం రోజు పాఠశాల వారు విద్యా భారతి అఖిల భారతీయ శిక్ష సంస్థాన్ సరస్వతి విద్యాపీఠం వారు నిర్వహించిన "సప్త శక్తి సంగం" కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ పిల్లలు సభ్య సమాజానికి ఉపయోగపడే వారీగా పిల్లల ను తీర్చి దిద్దే ది మాతృమూర్తి అని, తల్లిదండ్రుల ప్రవర్తన నే పిల్లలు ఆచరించి అమలు చేస్తారని అందుకే పిల్లలు సత్ ప్రవర్తన కలిగి సమాజాభివృద్ధికి ఉపయోగపడాలి అంటే తల్లిదండ్రులు తమ ప్రవర్తన ను పిల్లలపై పడకుండా మంచిగా సత్ ప్రవర్తన కలిగిన వారిగా పెంచాలని డాక్టర్ శ్రీదేవి పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయురాలు శ్రీదేవి కుటుంబ ప్రబోధం- పర్యావరణము పై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంస్కార వంతం గా ధర్మబద్ధం గా ఆర్థిక వనరులు సంపాదించుకోవాలని , పర భాషలను నేర్చుకోవడం నేడు ఎంతైనా అవసరమే అని, అయితే ప్రతి ఒక్కరు తమ మాతృభాష ను, మాతృభూమిని పుట్టిన ఊరు ను మరిచిపోవద్దు నిర్లక్ష్యం చేయొద్దని ఆమె అన్నారు. సందర్భాన్ని బట్టి మనము వేషధారణ చేసుకోవాలని, ఏ డెడ్ల వయసున్న బాలికకు స్లీవ్ లెస్ దుస్తులు వేస్తే బాగుంటుంది, కానీ అదే యుక్త వయసు వచ్చిన అమ్మాయిలకు అలాంటి డ్రస్సులు ఏస్తే జరగరాని అనర్థాలు జరుగుతాయని సమాజం లో కొన్ని అభ్యంతర సంఘటనలు జరుగుతాయని అందుకే తల్లిదండ్రులు పిల్లలపై తమ వస్త్రధారణ వేష ల ప్రభావం పడకుండా చూసుకోవాలని, ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు మానవ సంబంధాలు కొనసాగేవి అని అప్పుడే ప్రతి ఒక్కరు సంపాది సమిష్టిగా అభివృద్ధి చెందేవారని ఆమె అన్నారు. భగవద్గీత ఒక భక్తి ప్రబోధతతే కాదు అని భగవద్గీత మానవ వికాస మానవ జీవితం పరమార్థ సాధకత అని నేడు ప్రపంచ దేశాల వారందరూ తమ దైనందిన జీవితం లో అనుచరిస్తూన్న విజ్ఞాన బండాగారమని ఆమె అన్నారు. ప్రకృతి పర్యావరణాన్ని వేరు వేరు గా చూడవద్దని ప్రకృతి తోటే పర్యావరణాన్ని కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని ఆమె అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ఇష్టం గా ప్రేమించాలని తమ జీవితం లోనీ ఒడిదుడుకులను ఆర్థిక ఇబ్బందులను పనుల ఒత్తిడిని ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలపై రుద్ద కూడదని పిల్లల పై తల్లిదండ్రుల ఆచార వ్యవహారాలు తీవ్రప్రభావాన్ని చూపుతాయని అందుకే పిల్లలను భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణం గా పెంచి పెద్ద చేయాలని ఆమె పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. శ్రీ లక్ష్మి మాట్లాడుతూ తల్లి పిల్లలకు మొదటి గురువు అని మన దేశ సంస్కృతి సంప్రదాయాలతో పాటు మంచి నడవడిని సేవా భావాన్ని అలవడే విధం పెంచి పెద్ద చేయాలని ఆమె పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఆడ మగ తేడా లేకుండా పిల్లలందరిని తల్లిదండ్రులు సమానం గా పెంచి విద్యా బుద్ధులు నేర్పించాలన్నారు. నేటి సమాజం లో ఆడపిల్లలకు వారి వారి మాతృమూర్తులే జన్మనిరోధక వ్యక్తులుగా తయారవుతున్నారని, పెరిగిన విజ్ఞాన వైద్యాలతో తమ గర్భం లో ఉన్నది ఆడపిల్లని ముందుగానే తెలుసుకొని గర్భం లో పెరిగే ఆడపిల్లను బ్రూణ హత్యలు చేయవద్దు అని ఆమె మాతృమూర్తులకు విజ్ఞప్తి చేశారు. ఆకు తోట కుసుమ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య అనేది వివేకము ను నేర్పుతూ జీవితం లో స్థిరపడేందుకు ఎంతో కృషి చేసేది ఉపయోగపడేది విద్య అని అందుకే ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని తద్వారా అజ్ఞాన వివేకవంతులు కావాలని సమాజాభివృద్ధికి పాటుపడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. చదువుకోవడం మూలంగా స్త్రీలు విద్య వైద్య వైమానిక రంగాలలో రాజకీయాలలో రాణిస్తున్నారని వివిధ రంగాలలో విశిష్ట ప్రాముఖ్యతను ప్రదర్శించు అందరికీ ఆదర్శం గా నిలుస్తున్న మహిళల గురించి ఆమె విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. ఈ సప్తశక్తి సంగం కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుంధర మాతాజీ, వెంకట నరసమ్మ, ఆకుతోట రాజేశ్వరి, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆకుతోట సుదర్శన్ శెట్టి, సోమిశెట్టి ప్రేమ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా వికలాంగురాలై, భర్త లేకున్నా తన ముగ్గురు ఆడపిల్లలను చదివించి ప్రయోజకురాలుగా తయారుచేసిన తమ పాఠశాల పూర్వ విద్యార్థిని ల మాతృమూర్తి ఎస్పీ రాజేశ్వరీని పాఠశాల ఉపాధ్యాయినీలు శాలువా కప్పి సన్మానించారు. వివిధ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థుల మాతృమూర్తులకు పాఠశాల నుండి బహుమతులను అందజేశారు. నేను సృష్టికర్తను అంటూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ తమపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ సమాజాభివృద్ధికి పాటుపడే వారిగా తయారు చేస్తామని విద్యార్థిని విద్యార్థుల మాతృమూర్తులతో అలాగే పాఠశాల ఉపాధ్యాయినీలతో ప్రతిజ్ఞను చేయించారు.

## మహా పడిపూజకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఆర్ సీ ముధోల్ ప్రతినిధి కథం మారుతీ ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు డిసెంబర్ 06-12- 2025న జరగబోయే మహా పడిపూజ వాలేగాం కార్యక్రమానికి అయ్యప్ప సేవా సమితి స్వాములు ఆయన్ని ఘనంగా సన్మానించి,ఆహ్వానం ద్వారా అందించి పడిపూజకు తప్పకుండా హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా భైంసా మండల అధ్యక్షుడు దిగంబార్,బీజేవైఎం భైంసా మండల ఉపాధ్యక్షుడు ఎస్ గంగా ప్రసాద్,మాజీ సర్పంచ్ పోతన్న,బిజెపి సీనియర్ నాయకులు,మారుతి పటేల్ సాయినాథ్ పటేల్,గురు స్వాములు మారుతి పటేల్,నవీన్ రెడ్డి,నాగరాజప్ప,తదితరులు స్వాములు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఇద్దరు విద్యార్థినుల మిస్సింగ్ ఘటన కు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి

### డిఎస్ఎఫ్ఐ కొత్తగూడెం జిల్లా నాయకులు మాలోత్ అశోక్



పాల్వంచ మండల :కేంద్రంలో నటరాజ్ సెంటర్ లో జరిగిన సమావేశంలో డి ఎస్ ఎఫ్ ఐ నేతల ఆగ్రహంపాల్వంచ మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల రెసిడెన్షియల్ వసతి గృహం నుండి ఆదివారం రాత్రి 7వ తరగతి చదువుతున్న ఇద్దరు మైనర్ బాలికలు మిస్సయిన ఘటన పాల్వంచ జ్యోతి నగర్ లో చోటు చేసుకున్న విషయం అందరికి తెలిసిందే.. ఈ విషయంపై డిఎస్ఎఫ్ఐ నేతలు తీవ్రంగా ఆగ్రహించారు. సోమవారం పాల్వంచ మండల కేంద్రంలోని నటరాజ్ సెంటర్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొత్తగూడెం జిల్లా నాయకులు మాలోత్ అశోక్ హాజరై మాట్లాడుతూ... నవభారత ఆశ్రమ వసతి గృహంలో విద్యార్థిని ఉరివేసుకున్న ఘటన మరొక ముందే నేడు ఇద్దరు విద్యార్థులు మిస్సింగ్ అవడం అంటే విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమే అని కొనియాడారు.. విద్యావ్యవస్థ పట్ల గురుకులాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని తెలిపారు.. కనీసం గురుకులల్లో సీసీ కెమెరాలు కూడా పనిచేయని దుస్థితి నెలకొందని, గురుకులాల్లో చదివే విద్యార్థులు ఏ విధంగా సెక్యూరిటీ ఉందని ప్రశ్నించారు.. తక్షణమే ఆర్సిఓ (రీజినల్ కోఆర్డినేటర్ ఆఫీసర్) రాంబాబు గారు స్పందించి, జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకొని బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.. ఈ ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ పాల్వంచ మండల నాయకులు ఏం. వినోద్,విజయ్, లోకేష్,అరుణ్,మున్నా,చరణ్ తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు- మాజీ ఎంపీపీ,



పెద్దకొత్తపల్లి: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో అర్హులందరికీ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. పెద్దకొత్తపల్లి మండలం చేన్నపురావుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను సోమవారం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొజెటింగ్ కాపీలను అందజేయడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రతి పేద కుటుంబం ఇల్లు కట్టుకొని ఆత్మగౌరవంతో నిలబడాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలన చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి ప్రజలని మోసం చేసింది.కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఇచ్చిన ఒక్కొక్క పథకని మంజూరు చేస్తుందని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలోపెద్దకొత్తపల్లి మార్కెట్ చైర్మన్ దండు నరసింహ, మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వరరావు, చే న్నప్పరావుపల్లి మాజీ సర్పంచి విష్ణువర్ధన్ రెడ్డి మాజీ సర్పంచులు వి సత్యం, పగడాల చిన్నయ్య,ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి,వెంకటస్వామి, మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు రామచంద్రయ్య, ఆది ధర్మేందర్, కొల్లాపూర్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎండి రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహులపేట మండల కేంద్రంలోని మరియు పాఠశాలలు సందర్శించిన నేతలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్య నరసింహుల పేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు ఎర్ర దిలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు నర్సింహులపేట హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన చేసి నాణ్యత లేకపోవడంతోటి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించడం జరిగింది

**మెస్ చార్జెస్ పెంచాలని డిమాండ్ చేశారు**

ఎంపీపీ ఎస్ నరసింహుల పేట పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన చేసి అదే విధంగా తరగతి గదులను పరిశీలించి అధ్యయనం చేయగా ఒక తరగతి గది లోటుగా ఉండడంతో విద్యార్థులతో మాట్లాడి తెలుసుకోగా ఒక తరగతి గదిలేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిసింది మరి తక్షణమే దీనిని ఎంపీపీ ఎస్ పాఠశాలలో మరొక తరగతి గదిని నిర్మించాలని డిఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ నాయకులు ఎర్ర నిఖిల్ కుమార్ రావుల కిరణ్ మంద సాయి కృష్ణ జంపాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి జూపల్లిని కలిసిన డాక్టర్ శ్రీనివాస్ బృందం



పెద్దకొత్తపల్లి: హైదరాబాదులో ఎక్సైంజ్ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును సెక్రటేరియట్ ఛాంబర్ లో సోమవారం మర్యాదపూర్వకంగా ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో జరగబోయే భారీ బహిరంగ సభకు ఈ నెల 21/11/2025 శుక్రవారం రోజున ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ యెక్క భారీ బహిరంగ సభకు హాజరు కావలసిందిగా కోరుతూ ఆహ్వానించడం జరిగిందని డాక్టర్ పగడాల శ్రీనివాస్ తెలిపారు.వారితో పాటు భయ్యా వెంకటస్వామి ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి,పెబ్బేటి కృష్ణయ్య సింగిల్ విండో చైర్మన్,గడ్డికోపుల ఎల్లయ్య పెద్దకొత్తపల్లి మత్స్యకార సంఘం అధ్యక్షుడు,భాషమోని సైదులు నాగర్ కర్నూల్ జిల్లా మత్స్యకార నాయకులు,గట్టు ఆంజనేయులు,పసుపుల మల్లయ్య,పుట్ట ఆంజనేయులు,అనుకలి విష్ణు,బాల నారాయణ,శివమణి,కుల పెద్దలు సంఘం సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతకు తరలిన కల్వకోల్ కమ్యూనిస్టులు



/పెద్దకొత్తపల్లి: భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా సిపిఐ ప్రచార జాతాలను విజయవంతం చెయ్యాలని నాగర్ కర్నూలు జిల్లా సిపిఐ పార్టీ కౌన్సిల్ నెంబర్ మాజీ సర్పంచ్ పెబ్బేటి విజయుడు, కల్వకోల్ గ్రామ సిపిఐ కార్యదర్శి సంఘం కృష్ణ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లాకు సిపిఐ ప్రచార జాతకు కల్వకోల్ కమ్యూనిస్టులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పెబ్బేటి విజయుడు సంఘం కృష్ణ మాట్లాడుతూ నవంబర్ 17 నుండి 21 వరకు గద్వాల్ నుండి ప్రారంభమయ్యే కొత్తగూడెం వరకు నిర్వహించే ప్రచార జాతరను జయప్రదం చేయడమే లక్ష్యంగా సిపిఐ ప్రచార జాతాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 17న నాగర్కర్నూల్ సిపిఐ ప్రచార జాత నాగర్ కర్నూల్ కు రావడం జరుగుతుందని నాగర్ కర్నూల్ జిల్లాలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఫీజులో ప్రైవేట్ దందా రూ.125 ఫీజుకు రూ. వెయ్యి వసూలు

### ప్రైవేటు పాఠశాలల నిర్వాకం కొరవడిన విద్యాశాఖ పర్యవేక్షణ

### యుఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్




ఆర్ సీ ముధోల్ ప్రతినిధి కథం మారుతీ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భైంసా మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రెస్ మీట్ నిర్వహించి ఈ సందర్భంగా నామత్కర్ నవీన్ మాట్లాడుతూ..నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పలు ప్రైవేటు పాఠశాలల యాజ మాన్యాలు ఇష్టారీతిన వసూలు చేస్తున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు కంటే అధికంగా రాబడుతున్నరు.పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫీజును ఈ నెల వరకు చెల్లించాలని రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని దీంతో జిల్లాలోని ప్రవేట్ పాఠశాలలు విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులను వసూలు చేస్తున్నారన్నారు. జిల్లాలో అనేక ప్రైవేటు పాఠశాలలు ఉండగా అందులో కొన్నివేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రత్యేక తరగతుల పేరిట పదో తరగతి చదివే విద్యార్థులు పబ్లిక్ పరీక్షల ఫీజు రూ.125 చెల్లించాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొం ది. అయితే ప్రైవేటు స్కూళ్లు మాత్రం రూ.2000 నుంచి 2500 వరకు వసూలు చేస్తూ. తల్లిదండ్రులు సిబ్బందిని ప్రశ్నిస్తే వచ్చే పరీక్షల్లో తమ పిల్లలకు ఇబ్బందులు తప్పవని భావించి అడి గినంత చెల్లిస్తున్నట్లు తెలుస్తోందిఅన్నారు. దీంతో ప్రైవేటు విద్యాసంస్థలు అందిన కాడికి దండుకుంటున్నా యనే ఆరోపణలున్నాయి. ఇదే కాకుండా ప్రత్యేక తరగతులు, రోజువారీ స్లిప్ టెస్టు, గైడ్స్ వంటి వాటి పేరుతో అధిక మొత్తంలో వసూలు చేస్తున్నా యి. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి అధిక ఫీజులను అరికట్టాలని లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్వాతి, రాజేశ్వరి, అజయ్, సాయి, శివాజీ, కార్తీక్, పాండురంగ్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో గుర్తింపు మండలానికి గర్వకారణం.

### -బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్.

### -డబ్ల్యూ జే ఐ జర్నలిస్టు నాయకులకు ఘన సన్మానం...




గన్నేరువరం,: వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యవర్గంలో మండలానికి చెందిన పాత్రికేయులకు తగిన పదవులు పొందడం మండలానికి గర్వకారణం అని మానేరు బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కార్యవర్గ నియామకాల లో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడాల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మండల పాత్రికేయులు పులి సంతోష్ గౌడ్, జాలి నరేష్ రెడ్డి లు ఈసీ మెంబర్లుగా నియామకం కాగా వారిని బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ మండల ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పాత్రికేయులు జిల్లా స్థాయిలో ఎదగడం ఆనందకరమని మండల సమస్యలను గుర్తించి సమస్యల సాధనకు కృషి చేస్తున్న పాత్రికేయులకు ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ సభ్యులు పాశం ఎల్లయ్య, వడ్నాల తిరుపతి, ముడికే రమేష్, నేరెళ్ల నరేష్, జీల వెంకటేష్, భీమనాతి వెంకటేష్, కాంగ్రెస్ నాయకుడు గుర్రం వాసు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘట్టమనేని అబ్బాయి.. రవీనా టాండన్ అమ్మాయి..

RX 100', 'మహాసముద్రం' లాంటి ఇంటెన్స్, రా సినిమాలు తీయడంలో దర్శకుడు అజయ్ భూపతిది ప్రత్యేక శైలి.

100', 'మహాసముద్రం' లాంటి ఇంటెన్స్, రా సినిమాలు తీయడంలో దర్శకుడు అజయ్ భూపతిది ప్రత్యేక శైలి. ఆయన ఇప్పుడు తన నాలుగో సినిమా 4 కోసం ప్లాన్ సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్ట్ కొద్ది వారాల క్రితమే ప్రకటించినా, అసలు సస్పెన్స్ మాత్రం హీరో, హీరోయిన్ల గురించే నడిచింది. ఇప్పుడు ఆ సస్పెన్స్‌కు తెరదించుతూ, టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న ఇద్దరు క్రేజీ స్టార్ కిడ్స్‌ను మేకర్స్ అధికారికంగా పరిచయం చేశారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా నేషనల్ సెన్సేషన్ రషా థడానీని స్వాగతిస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈమె 90ల నాటి స్టార్ హీరోయిన్ రవీనా టాండన్, ప్రముఖ నార్త్ ఇండియన్ డిస్ట్రిబ్యూటర్ అనిల్ థడానీల కుమార్తె. ఇప్పటికే 'ఆజాద్' అనే హిందీ చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన రషా, ఉయ్ అమ్మా పాటతో సోషల్ మీడియాను షేక్ చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో రషా ఒక బైక్‌పై చాలా స్టైలిష్, రగ్డ్ లుక్‌లో కనిపించడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఇక ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం అవుతున్న హీరోది కూడా ఇండస్ట్రీలో చాలా పెద్ద బ్యాక్‌గ్రౌండ్. సూపర్ స్టార్ కృష్ణ గారి మనవడు, దివంగత రమేష్ బాబు గారి కుమారుడు అయిన జయ కృష్ణ ఘట్టమనేని ఈ సినిమాతో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. ఇలా ఘట్టమనేని మూడో తరం వారసుడు, రవీనా టాండన్ కూతురు కలిసి నటిస్తుండటం ఈ ప్రాజెక్ట్‌కు అతిపెద్ద హైలైట్‌గా నిలిచింది. దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రాన్ని తన మార్క్ స్టైల్‌లో ప్లాన్ చేశారు. ఇది ఒక ఇంటెన్స్ లవ్ స్టోరి అని కొండల నడుమ చాలా సహజంగా సాగుతుందని చిత్ర బృందం తెలిపింది. ముఖ్యంగా, తన సినిమాల్లో హీరోయిన్ పాత్రలను చాలా బలంగా రాసుకునే అజయ్ భూపతి, ఈ సినిమాలో కూడా రషా థడానీ కోసం ఒక పవర్‌ఫుల్, ఇంటెన్స్ రోల్‌ను సిద్ధం చేశారని సమాచారం. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? ఈ భారీ డెబ్యూ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్‌లోని ఇద్దరు దిగ్గజ నిర్మాతల అండ దొరికింది. లెజెండరీ ప్రొడ్యూసర్ సి. అశ్విని దత్ (వైజయంతీ మూవీస్) ఈ చిత్రాన్ని సమర్పిస్తుండగా, 'చందమామ కథలు' బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. ఈ కాంబినేషన్ చూస్తుంటే, ఇది డెబ్యూ సినిమా అయినా నిర్మాణ విలువలు ఏమాత్రం తగ్గకుండా భారీగా ఉండనున్నాయి. ఈ కొత్తతరం ప్రేమకథ రెగ్యులర్ షూటింగ్ ఈ నెలలోనే ప్రారంభం కానుంది. సినిమా అసలు టైటిల్‌ను, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. ఇక స్టార్ కిడ్స్, స్టార్ డైరెక్టర్, స్టార్ ప్రొడ్యూసర్స్ కలయికలో వస్తున్న ఈ సినిమా రాబోయే అప్డేట్స్ తో ఎలాంటి హైప్ ని క్రియేట్ చేస్తుందో చూడాలి.



## ఫోటో దిగితే పెళ్లి చేసేస్తారా? పెళ్లి రూమర్లపై త్రిష అసహనం

త్రిష ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడంతో ఎప్పటికప్పుడు ఆమె పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలొస్తూనే ఉంటుండగా, ఈ మధ్య ఆ వార్తలు మరీ ఎక్కువయ్యాయి.

హీరోయిన్ త్రిష కృష్ణన్ కు ఉన్న క్రేజ్ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. దాదాపు 20 ఏళ్లుగా సినీ ఇండస్ట్రీలో ఉన్న త్రిష ఇప్పటికీ యంగ్ హీరోయిన్లతో సమానంగా పోటీ పడి, విభిన్న పాత్రలతో ఆడియన్స్ ను అలరిస్తూ వస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఇప్పటికీ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్న త్రిష నాలుగు పదుల వయసు దాటినా ఇంకా పెళ్లి చేసుకోలేదు. త్రిష పెళ్లిపై కొన్నాళ్లుగా రూమర్లు త్రిష ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడంతో ఎప్పటికప్పుడు ఆమె పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలొస్తూనే ఉంటుండగా, ఈ మధ్య ఆ వార్తలు మరీ ఎక్కువయ్యాయి. త్రిష ఓ స్టార్ హీరోతో ప్రేమలో ఉందని, త్వరలోనే అతన్ని పెళ్లి చేసుకోబోతుందని అంతేకాకుండా త్రిష రాజకీయాల్లోకి కూడా వస్తుందని వార్తలొస్తున్న నేపథ్యంలో ఈ వార్తలపై త్రిష రియాక్ట్ అయ్యారు. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఇలాంటివి చూస్తుంటే అసహ్యంగా ఉంది తన పెళ్లి, రాజకీయ అరంగేట్రం గురించి వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని త్రిష క్లారిటీ ఇచ్చారు. ఫ్రెండ్స్ తో దిగిన ఫోటోలను వేరేలా భావించి, దానికి అవాస్తవ కథనాలను జోడించి ప్రచారం చేస్తున్నారని, నేను ఎవరితో ఫోటో దిగితే వారితో పెళ్లి జరిగినట్టేనా? ఇంకా ఎంతమందితో నా పెళ్లి చేస్తారంటూ అం గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? పెళ్లి వార్తలపై స్వయంగా త్రిష క్లారిటీ ఇవ్వడంతో ఇప్పటికైనా ఈ రూమర్లు ఆగుతాయేమో చూడాలి. ఇక అమ్మడి కెరీర్ విషయానికొస్తే త్రిష చాలా కాలం తర్వాత తెలుగు సినిమాలోకి రీఎంట్రీ ఇస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న విశ్వంభర మూవీలో త్రిష హీరోయిన్ గా నటిస్తున్నారు. సుమారు రూ.150 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సోషియో ఫాంటసీ మూవీ వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## నాగార్జున ఫ్యామిలీ మెంబర్ డిజిటల్ అరెస్ట్.. కింగ్ షాకింగ్ కామెంట్స్!





పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. నేపథ్యంలో సినీపెద్దలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్టార్ నటుడు, నిర్మాత అక్కినేని నాగార్జున మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అవును... పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ నిర్వాహకుడి వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వెబ్ సైట్ వెనకున్న మాస్టర్ మైండ్ ఇమ్మడి రవి వద్ద ఉన్న హార్డ్ డిస్క్ లో సుమారు 21 వేల సినిమాలు ఉన్నాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించడం షాకింగ్ గా మారింది. అనంతరం అక్కినేని నాగార్జున మీడియాతో మాట్లాడారు. ప్రభాస్ కొత్త లుక్స్.. దేనికోసం? ఈ సందర్భంగా... ఐబొమ్మతో సినిమా పైరసీ అనేది కేవలం రూ.20 కోట్ల కోసం చేసిన పని కాదని.. దీని వెనుక అంతర్జాతీయ రాకెట్, అంతర్జాతీయ మోసం ఉందని తెలిపారు. అతని వద్ద 50 లక్షల మంది సబ్ స్క్రైబర్స్ ఉన్నారని సీపీ సజ్జనార్ తెలిపారని.. అంటే వారందరి పర్సనల్ డేటా పూర్తిగా వాళ్ల వద్ద ఉన్నట్లేనని అన్నారు. ఈ నేపథ్యంలో తన కుటుంబంలో జరిగిన షాకింగ్ విషయాన్ని పంచుకున్నారు. ఇందులో భాగంగా... సుమారు ఆరేడు నెలల క్రితం తన కుటుంబ సభ్యుల్లో ఒకరిని ఆల్ మోస్ట్ రెండు రోజులు డిజిటల్ అరెస్ట్ చేశారని నాగార్జున తెలిపారు. దీని వెనుకున్న వ్యవస్థ పక్కాగా పని చేస్తుందని.. ఇందులో తొలుత ట్రాప్ చేస్తారని, బలహీనతలు తెలుసుకుంటారని.. ఈ క్రమంలో క్రెడిట్ కార్డ్ వివరాలతో పాటు అన్ని వివరాలు సంపాదిస్తారని అన్నారు. పైరసీ లో సినిమాలు చూపించడం అనేది బిగ్ ట్రాప్ అని తెలిపారు. హనీ రోజ్ 'రాహేలు' ట్రైలర్.. చీకట్లో ఎరుపెక్కిన కళ్ళు వెతకాలి..! తన ఇంట్లో ఫ్యామిలీ మెంబర్ కీ ఈ సమస్య ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించినట్లు నాగార్జున తెలిపారు. దీంతో పోలీసులు లైన్ లోకి రాగానే.. డిజిటల్ అరెస్ట్ కు ప్రయత్నించినవాళ్లు వెంటనే మాయమైపోయారని అన్నారు. అయితే, తర్వాత వాళ్లను ట్రేస్ చేయడం కుదరలేదని.. వాళ్లు అంత పగడ్బందీగా ఉన్నారని నాగ్ వివరించారు. పైరసీ సినిమా వెబ్ సైట్ నిర్వాహకులు.. జనాలకు ఏదో ఉచితంగా సినిమాలు చూపించాలని కాదని, దీని వెనుక బిగ్ ప్లాన్ ఉంటుందని, ఇందులో భాగంగా వేల కోట్ల రూపాయలు సంపాదన లక్ష్యం ఉంటుందని, ఇమ్మడి రవి వద్ద దొరికిన రూ.3 కోట్లు వాళ్ల సంపాదనలో 'చిల్లర' అని నాగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఆంధ్ర కింగ్ తాలూకా.. రామ్ కాన్ఫిడెన్స్ ఏ లెవెల్లో ఉందంటే..



'ఇస్మార్ట్ శంకర్' తర్వాత రామ్ పోతినేని నుంచి వస్తున్న ప్రతీ సినిమాపై అంచనాలు భారీగానే పెరుగుతున్నాయి. ఎందుకంటే అతను ప్రతీ సినిమాతో కొత్త తరహా ఎంటర్టైన్మెంట్ ప్లాన్ చేస్తున్నాడు. అందుకే ఈసారి ఆంధ్రా కింగ్ తాలుకా సినిమాపై కూడా పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అవుతున్నాయి. బడా హిట్స్ అందించిన మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో సినిమా కావడంతో, 'ఆంధ్ర కింగ్ తాలూకా'పై ట్రేడ్ వర్గాల్లో సైతం గట్టి బజ్ నడుస్తోంది. ఇది రొటీన్ మసాలా సినిమా కాదు, "బయోపిక్ ఆఫ్ ఎ ఫ్యాన్" (ఒక అభిమాని బయోపిక్) అనే కొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమా ఔట్‌పుట్‌పై హీరో రామ్, నిర్మాతలు ఎంత నమ్మకంతో ఉన్నారంటే, ముందుగా ప్రకటించిన నవంబర్ 28కి బదులుగా, ఒక రోజు ముందే.. అంటే నవంబర్ 27నే సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే రామ్ ఫైనల్ కాపీ చూసుకున్నాడట. ఎక్కడ బోర్ కొట్టకుండా పర్ఫెక్ట్ టైమింగ్ లో సినిమా కొనసాగుతుందట. ఇక ఈసారి హిట్టు గ్యారెంటి అనే నమ్మకంతో రామ్ ఉన్నట్లు ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. కాన్ఫిడెంట్ వచ్చాకనే అనుకున్న డేట్ కంటే ముందుగానే సినిమాను రిలీజ్ చేయాలని డిసైడ్ అయ్యారట. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఈ నమ్మకానికి తగ్గట్టే, వివేక్ మెర్విన్ అందించిన పాటలు కూడా ఇప్పటికే చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. రామ్, మైత్రీ సంస్థల ఇంతటి నమ్మకానికి అసలు కారణం దర్శకుడు మహేష్ బాబు పి అని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. ఆయన రాసుకున్న ఈ అభిమాని బయోపిక్ కథ, భారతీయ సినిమాలో మునుపెన్నడూ చూడని విధంగా చాలా కొత్తగా ఉందట. దర్శకుడు మహేష్ బాబు ఈ యూనిక్ పాయింట్‌ను అద్భుతంగా డీల్ చేశారని, అందుకే రామ్ ఈ ప్రాజెక్ట్‌ను అంతగా నమ్మాడని తెలుస్తోంది. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? ఈ సినిమా కేవలం రామ్ ఇమేజ్‌పైనే కాకుండా, కథనంపై బలంగా ఆధారపడి ఉంటుందని సమాచారం. "ప్రేక్షకులు ఈ సినిమాలో తమను తాము చూసుకుంటారు" అని మైత్రీ మూవీ మేకర్స్ చెబుతుండటం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ వినూత్న కథకు కన్నడ స్టార్ ఉపేంద్ర లాంటి పవర్‌ఫుల్ యాక్టర్ కీలక పాత్రలో నటించడం సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించింది. సాంకేతికంగా కూడా ఈ సినిమాకు టాప్ టీమ్ పనిచేసింది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ దీనికి ఎడిటర్‌గా పనిచేస్తుండగా, సిద్ధార్థ నూని సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఇప్పటికే పాటలతో హైప్ తెచ్చిన టీమ్, నవంబర్ 18న కర్నూలులో భారీ ఎత్తున పబ్లిక్ ఈవెంట్ నిర్వహించి ట్రైలర్‌ను లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది. ఏదేమైనా సరికొత్త కాన్సెప్ట్ లో నెవ్వర్ బిఫోర్ అనే కాంబినేషన్ లో వస్తున్న ఆంధ్రా కింగ్ తాలుకా మంచి హైప్ క్రియేట్ చేసుకుంటోంది. ఇక నవంబర్ 27న రాబోతున్న ఈ సినిమా, ప్రేక్షకులకు ఎలాంటి కొత్త అనుభూతిని ఇస్తుందో చూడాలి.



## వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా!

మాస్ ఇమేజ్ ఉన్న రవితేజ భర్తమహాశయులు లాంటి కాన్సెప్ట్ లో నటిస్తుండటంతో? కథలో రాజా పాత్ర ఎలా ఉంటుంది? అన్నది అందరిలోనూ ఓ సస్పెన్స్. ఈ కథను డీల్ చేస్తోన్న కిషోర్ తిరుమల సెన్సిబుల్ డైరెక్టర్. ఎలాంటి పాయింట్ అయినా సున్నితంగా అందంగా చెప్పడం అతడి ప్రత్యేకత. డిజాస్టర్ అనే సినిమా ఇంత వరకూ అతడి ఖాతాలో లేదు. భర్త మహాశయులు అనే టైటిల్ ని బట్టే ఇదో ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని తెలుస్తోంది. కానీ అందులో కిషోర్ మార్క్ తప్పని సరి అనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో ఈ సినిమా రవితేజ మాస్ యాంగిల్ కి కాస్త దూరం జరిగి పని చేస్తున్నాడా? అన్న సందేహం అందరిలో ఉంది. ప్రభాస్ కొత్త లుక్స్.. దేనికోసం? వరుస ఫ్లాప్ ల పరంపరలో భర్తమహాశయులు ఉపశమనం ఇస్తుందనే అంచనాలు ఉన్నాయి. రిలీజ్ కు ముందు దీన్ని ఓ పాజిటివ్ సైన్ గాచెప్పొచ్చు. ఇదే పరంపరలో మరో క్లాసిక్ డైరెక్టర్ రవితేజకు జత అయ్యాడు. అతడే శివ నిర్వాణ. ఇద్దరి కాంబినేషన్ లో ఓ క్రైమ్ థ్రిల్లర్ తెరకెక్కుతుందంటూ ప్రచారం మొదలైంది. క్రైమ్ థ్రిల్లర్ అంటే రవితేజకు కొత్తేం కాదు. ఇప్పటికే ఈ జానర్ లో చాలా సినిమాలు చేసాడు. కానీ శివ నిర్వాణకు మాత్రం కొత్త ప్రయత్నమనే చెప్పాలి. హనీ రోజ్ 'రాహేలు' ట్రైలర్.. చీకట్లో ఎరుపెక్కిన కళ్ళు వెతకాలి..! ఇంత వరకూ శివ కేవలం క్లాసిక్ లవ్ స్టోరీలు మాత్రమే డీల్ చేసాడు. తన ప్రేమ కథని తెలివిగా ఎమోషన్ తో ప్రేక్షకులకు కనెక్ట్ చేసాడు. ఖుషీ సహా అదే ప్యాట్రన్ లో సాగినా డివైడ్ టాక్ తో బయట పడింది. నానితో టక్ జగదీష్ అంటూ యక్షన్ డ్రామా ప్రయత్నించాడు కానీ ఫలించలేదు. ఈ జానర్ శికు పూర్తిగా కొత్త. మరి క్రైమ్ థ్రిల్లర్లలో ఆరితేరిన రవితేజను శివ ఎంత కొత్తగా చూపిస్తాడు? అన్నది ఇప్పుడు ఆసక్తికరం. క్రైమ్ థ్రిల్లర్ జానర్లు ఆడియన్స్ కొత్తేం కాదు. సస్పెన్స్ థ్రిల్లర్స్, ఇన్విస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రాలకు ఈ మధ్య కాలంలో ట్రెండింగ్ సబ్జెక్ట్ లుగా మారాయి. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? వాస్తవ సంఘటనల స్పూర్తితో కథలు అల్లి ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లేతో ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేస్తున్నారు.క్రైమ్ జానర్లో ప్రేక్షకులకు వీలైనంత కొత్త అనుభూతిని పంచడం కోసం రైటర్స్ కం మేకర్స్ ఎంతో గ్రౌండ్ వర్క్ చేస్తున్నారు. మరి రవితేజ కోసం శివ రాసిన క్రైమ్ థ్రిల్లర్ ఎంత కొత్తగా ఉంటుంది? క్రైమ్ కథల్లో శివ ఎంత ఇన్నో వేటివ్ గా ఉన్నాడు? అన్నది చూడాలి. అలాగే క్రైమ్ థ్రిల్లర్ అంటే రవితేజ మార్క్ యాక్షన్ ఎలివేషన్ ఎలాగూ ఉంటుంది. కిషోర్ ఫ్లేవర్ నుంచి బయటకు రాగేనే రాజా వెంటనే మళ్లీ ఓల్డ్ గెటప్ లోకి ఎక్కిపోతాడు.



## సంచలన వెబ్ సిరీస్ లో తమన్నా-కాజల్!

**కానీ రిలీజ్ అయిన తర్వాత ఫలితం అన్నింటిని పటా పంచల్ చేసింది. తన కళా ఖండంతో ప్రేక్షకుల్ని ఓ సరికొత్త ప్రపంచంలో విహరించేలా చేసాడు సంజయ్.**

మనీషా కోయిరాలా, సోనాక్షి సిన్హా, అతిది రావు హైదరీ, రిచా చద్దా, షర్మిన్ సెగల్ ఇలా బాలీవుడ్ భామలందర్నీ ఒకే ఫ్రేమ్ లో హీరామండి: ది డైమండ్ బజార్ లో సంజయ్ లీలా భన్సాలీ ఎంత అందంగా..అద్భుతంగా ఆవిష్కరిం చాడో చెప్పాల్సిన పనిలేదు. తొలి భాగం సీజన్ లో ఒక్కో పాత్ర ఒక్కో ఆణిముత్యంలా హైలైట్ అయింది. అందాల తారలంతా ఆ కథలో మహారాణుల్లా అలరించారు. ఓ పాత కథని సంజయ్ చెప్పడంతో ఇప్పటి జనరేషన్ కి కనెక్ట్ అవుతుందా? లేదా? అని రిలీజ్ కు ముందు ఎన్నో సందేహాలు వ్యక్తమయ్యాయి. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! సీక్వెల్ సన్నాహాల్లో సంజయ్ లీలా భన్సాలీ: కానీ రిలీజ్ అయిన తర్వాత ఫలితం అన్నింటిని పటా పంచల్ చేసింది. తన కళా ఖండంతో ప్రేక్షకుల్ని ఓ సరికొత్త ప్రపంచంలో విహరించేలా చేసాడు సంజయ్. తాజాగా ఇప్పుడీ సిరీస్ కు సీక్వెల్ కూడా ముస్తాబవుతుంది. మరికొన్ని రోజుల్లో సీక్వెల్ పట్టాలెక్కుతుందని రచయితల్లో ఒకరైన విభుపూరి తెలిపారు. ప్రస్తుతం సీక్వెల్ స్క్రిప్ట్ దశలో ఉంది. త్వరలోనే షూటింగ్ కి సంబంధించిన వివరాలు తెలియజేస్తాం అన్నారు. సీక్వెల్ లో యధావిధిగా పాత పాత్రలు కొనసాగుతాయి. అయితే వాటితో పాటు, మరికొన్ని కొత్త పాత్రలు యాడ్ కానున్నాయి. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? సౌత్ మార్కెట్ కోసమా? ఈ నేపథ్యంలో రెండు పాత్రలకు సౌత్ లో ఎంతో ఫేమస్ అయిన మిల్కీబ్యూటీ తమన్నా, చందమామ కాజల్ అగర్వాల్ ను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఆ రెండు పాత్రలు కూడా తొలి భాగం పాత్రలకు ధీటుగా మలుస్తారనే ప్రచారం జరుగుతోంది. ప్రత్యేకించి వీరిదర్నీ ఎంపిక చేసుకోవడానికి ఓ కారణం కూడా వినిపిస్తోంది. సౌత్ లో మరింతగా హీరామండి కనెక్ట్ అవ్వాలంటే కాజల్, తమన్నా లాంటి వారి సహకారం అవసరమని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ పరంగా ఇద్దరు సీక్వెల్ కు ప్లస్ అవుతారు. రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' మేనియా.. పెరుగుతున్న వసూళ్లు! ఆ భామలకు తగ్గ నటీమణులే: ఇద్దర్నీ కూడా ఆ పాత్రలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గానూ సంజయ్ భావిస్తున్నాడుట. ఇప్పటికే సౌత్ లో తమన్నా, కాజల్ అగర్వాల్ నటులుగా ఎగ్జిట్ అయ్యారు. అప్పుడప్పుడు అవకాశాలు వస్తే నటించడం తప్ప! మునుపటిలా ప్రయాణం చేయడం లేదు. ఇలాంటి తరుణంలో హీరామండి లాంటి సిరీస్ లో ఛాన్స్ అంటే గొప్ప అవకాశంగానే భావించొచ్చు. ఇలాంటి సిరీస్ లు వాళ్ల కెరీర్ కు ఎంతో దోహదం చేస్తాయి. హీరోయిన్లగా, ఐటం భామలగా కోలీవుడ్ సహా టాలీవుడ్ లోనూ సత్తా చాటారు. కాజల్ వయసు ఇప్పటికే 40 దాటగా, తమన్నా 35 క్రాస్ చేసింది. హీరామండి లో ఇప్పటికే భాగమైన వారి వయసు కూడా 35 నుంచి 40 ఏళ్లు పైబడిన వారే. వారందరికీ తమన్నా, కాజల్ సరితూగే నటులే.